

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
శుక్రవారం, 26 సెప్టెంబర్ 2025
పేజీలు 17


## ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా

# ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలి

కక్కలపల్లి కాలనీ గ్రామపంచాయతీలో ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాథ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా ప్రతి ఒకరూ అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపుని చ్చారు. గురువారం ఉదయం అనంతపురము రూరల్ మండలంలోని కక్కలపల్లె కాలనీ గ్రామ పంచాయతీలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఏక్ దిన్.. ఏక్ ఘంట.. ఏక్ సాథ్ (ఒకరోజు. ఒక గంట.. అందరూ కలిసి..) కార్యక్రమంలో కక్కలపల్లె సర్పంచ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని శంకర్, సీఈఓ జిల్లా పరిషత్ శివశంకర్, డీపీఓ నాగరాజు నాయుడు, ఎస్ఈ ఆర్.డబ్ల్యు.ఎస్ సురేష్, తదితర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 500 పైచిలుకు గ్రామాల్లో, మున్సిపాలిటీలలో ఒకేసారి ఏక్ దిన్.. ఏక్ ఘంట.. ఏక్ సాథ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఒకరోజు చేయవలసినది కాదని, మన ఇంట్లో మనం ఎలా శుభ్రం చేసుకుంటామో.. అలాగే మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇది ప్రభుత్వం మాత్రమే కాదు మన అందరి బాధ్యత అన్నారు. ప్రతిరోజు ఒక గంట, కొంత సమయం ఇంట

మిగతా 3లో

### నూతన జిల్లా కలెక్టర్‌ను

## మర్యాదపూర్వకంగా కలిసిన జేఎన్టీయూఏ వీసీ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు గురువారం జిల్లా నూతన కలెక్టర్ ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. జేఎన్టీయూలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్, స్టార్ టాప్ ఇన్నోవేషన్, పరిశోధనల గురించి వివరించారు. జిల్లా అభివృద్ధిలో జేఎన్టీయూఏ పాత్ర ప్రముఖంగా ఉంటుందని ఉపకులపతి నూతన కలెక్టర్ కు తెలపగా సాంకేతిక విద్య అభివృద్ధికి జేఎన్టీయూ ఏ అవలంబిస్తున్న నూతన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ ఆనంద్ ఉపకులపతిని అభినందించారు.



### సౌభాగ్య లక్ష్మిగా దర్శనమిచ్చిన...

## పెన్నహోబిలం ఉద్భవలక్ష్మి అమ్మవారు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం పెన్నహోబిలంలో దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నాలుగో రోజు గురువారం ఉద్భవ లక్ష్మి అమ్మవారు భక్తులకు సౌభాగ్య లక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఆశ్వీయుజ శుద్ధ చవతి గురువారం వేకువ జామునే అమ్మవారి మూల మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి సౌభాగ్య లక్ష్మి రూపంలో కొలువు దీర్చారు. అంతకుమునుపు సౌభాగ్య లక్ష్మి రూపంలో కొలువుదీరిన ఉద్భవలక్ష్మి అమ్మవారిని

మిగతా 02

### వైసీపీ యువనేతది

# రోడ్డు ప్రమాదమా.. హత్యనా..?



### ఉలిక్కిపడిన కళాపురం

#### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి



సతీష్ రెడ్డి

**పామిడి, రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని జీ కొట్టాల గ్రామానికి చెందిన వైసీపీ రూరల్ బూత్ కన్వీనర్ దేవన సతీష్రెడ్డి(34) బుధవారం రాత్రి అనుమానస్పదస్థితిలో మృతి చెందాడు. ఆ యువనాయకుడిది రోడ్డు ప్రమాదమా.. హత్యనా.. అని అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ ఘటనతో కాళాపురం ఒక్కసారిగా ఉలిక్కిపడిది. ఫ్యాక్షన్ గ్రామమైన కాళాపురం పంచాయతీ అయిన జీ కొట్టాల గ్రామ యువ నాయకుడు దేవన సతీష్ రెడ్డి మృతి సంచలనాత్మకమైంది. ఈ మృతిపై గురు వారం పోలీసులు విచారణను ముమ్మరంగా చేపట్టారు. అందులో భాగంగా సంఘటనాస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ పరిసరాల ప్రాంతాలను పలుమార్లు పరిశీలించారు. సంఘటనా స్థలం వద్ద ఉన్న ఆధారాలను సేకరించారు. కాళాపురం రోడ్డు ఉదయం నుంచి రాత్రి వరకూ పోలీసు అధికా రుల రాకపోకలతో ఉత్కంఠత నెలకొంది. ఈ సంఘ టన ఎలా జరిగిందని తెలుసుకునేందుకు ప్రజలు ఉత్క ంఠతగా ఎదురు చూస్తున్నారు. పోస్టుమార్థం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సతీష్ రెడ్డి మృతి రోడ్డు ప్రమాదమా.. హత్యనా..? అన్నది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

**నిజాలు నిగ్గు తేల్చాలి**
**: మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి**

03

వైసీపీ రూరల్ బూత్ కన్వీనర్ దేవన సతీష్‌రెడ్డి

### అనంతలో

# ఆడ శిశువు ఆక్రందనలు

### అప్పుడే పుట్టిన నవజాత శిశువును కవర్‌లో చుట్టి రోడ్డు పక్కన వదిలేసిన దుర్మార్గం



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** తెలతెలవారుతుండగా వినిపించిన ఆడ శిశువు కేకలతో అనంతపురం ఉలిక్కిపడింది. అప్పుడే పుట్టిన నవజాత శిశువును ఎవరో ఓ కవర్ లో చుట్టి రోడ్డు పక్కన వదిలి వెళ్లారు. అంతలోనే శిశువు కేకలతో చుట్టుపక్కల ఇళ్ల వారు అప్రమత్తమయ్యారు. అక్కడి దృశ్యాలు చూసి చలించిపోయారు. అయ్యో పాపం అంటూ ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులు క్షణాల్లో అక్కడికి చేరుకొని శిశువును అక్కున చేర్చుకున్నారు అనంతపురం సాయినగర్ 7వ క్రాస్ లో గురువారం తెల్లవారుజామున నవజాత శిశువు(ఆడబిడ్డ)ను పాలిథిన్ కవర్ లో చుట్టి రోడ్డు పక్కగా వదిలి వెళ్ళడం అందరినీ ఆందోళనకు గురి చేసింది. శిశువు కేకలు విని చుట్టు పక్కల ఇళ్ల వారు నిద్రలేచి అందరికీ సమాచారం ఇచ్చారు. స్థానికుల సమాచారంతో తక్షణం రంగంలోకి అధికారులు దిగారు. ఈ విషయం క్షణాల్లో అందరికీ తెలిసిపోయింది. వెంటనే 3వ సచివాలయం మహిళా పోలీస్ టీఎం సుస్మిత, అంగన్వాడీ కార్యకర్త అరుణ, ఏ.ఎన్.ఎం

మిగతా 02

## అన్నపూర్ణేశ్వరి అలంకరణలో దుర్గమ్మ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : దేవీ నవరాత్రులు సందర్భంగా అన్నపూర్ణేశ్వరి అలంకరణలో గురు వారం దుర్గమ్మ దర్శనం ఇచ్చారు.. ఈ నేపథ్యంలో బళ్లారి పట్టణంలోనే పటేల్ నగర్ లో ఉండే సన్నదుర్గాలయంలో అర్చకులు సంతోష్ కుమార్ ఉదయం నుంచి అమ్మవారిని ప్రత్యేక పుష్పాలం కరణ విశేషమైన పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు.. అనంతరం అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని తీర్థ ప్రసాద వినియోగలు అందించారు.

## కాత్యాయనీ అలంకారములో... ఉరగాద్రి చౌడేశ్వరి దేవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో పలు ఆలయాల్లో విజయదశమి శరన్నవరాత్రి ఉత్స వాలు వేడుకగా, భక్తిశ్రద్ధలతో, కనుల పందు వగా కొనసాగుతున్నాయి. దేవి శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని అమ్మవారి ఆల యాలు విద్యుత్తు దీప కాంతుల అలంకరణలో వెలుగులీనుతున్నాయి. నిత్యం ప్రత్యేక అలం కరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తు న్నారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలో వెలసిన చేనేతల ఆరాధ్య దైవం ఊరగాద్రి చౌడేశ్వరి దేవి ఆశ్వీయుజ శుద్ధ చవతి నాలుగో రోజు గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలం కరించి శ్రీ కాత్యాయనీ రూపంలో కొలువు దీర్చారు. అనంతరం అమ్మవారికి కుంకు మార్చన, ఆకు పూజ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. తదనంతరం ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు భక్తుల కు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ఉరగాద్రి చౌడేశ్వరి దేవి దర్శనార్థం వచ్చిన మహిళలు అమ్మవారి ఆశీర్వచనం అందుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు మాట్లాడుతూ సకల దేవి స్వరూపాలకు శ్రీ కాత్యాయనీ మూల రూపమని, అమ్మవారిని కొలిస్తే దారిద్ర దుఃఖాలను తొలగించి సకల ఐశ్వర్యాభిష్టాలను సిద్ధింప చేస్తుందని తెలిపారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కులస్తులు, భక్తులు పాల్గొన్నారు.

### పయ్యావుల సోదరుల చొరవతో

## గుంతల రోడ్డుకు మోక్షం

### మట్టితో సరి చేయించిన సర్పంచ్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప కళ్యాణదుర్గం ప్రధాన రహదారిలో ఆవులన్న గ్రామ సమీపంలో కాలువ కోసం రోడ్డు త్రవ్వడంతో ప్రక్కన తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయడంతో తాత్కాలిక రోడ్డులో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరడంతో ద్విచక్ర వాహనదారులకు ప్రయాణం చేయడానికి ఇబ్బందిగా మారడంతో ఈ విషయాన్ని ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు శ్రీనివాసులు దృష్టికి తీసుకుపోవడంతో, వారి చొరవతో ఒక్కరోజు సమయంలోపు దాదాపు 35 ట్రాక్టర్లు మట్టినీ గుంతలో వేసి గుంతను పూర్తిగా మూసి వేసి రోడ్డును జెసిపి తో సరి చేయడం జరిగింది. రోడ్డు ను సరి చేయడంతో వాహనదారులు సంతోషం వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## బెలుగుప్ప ఎస్సీ కాలనీ డ్రైనేజీని క్లీనింగ్ చేయించిన టిడిపి నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీలు నిండి రోడ్డుపైకి నీరు రావడంతో ఎస్సీ కాలనీ రోడ్లు మురికి నీటితో అపరిశుభ్రంగా ఉండడంతో, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున స్వచ్ఛభారత్ కార్మికులతో చెత్తాచెదారంతో డ్రైనేజీ నిండడంతో డ్రైనేజీని క్లీనింగ్ చేయడం పనులు ప్రారంభించడం జరిగిందని, రెండు మూడు రోజుల్లో డ్రైనేజీ క్లీన్ చేయడం పూర్తవుతుందని, మురికి నీరు సక్రమంగా పోయే విధంగా పనులు చేయించి మురికి నీరు రోడ్డు మీద రాకుండా చేస్తామని టిడిపి నాయకులు మల్లికార్జున తెలిపారు.

### తిమ్మాపురం, చోళసముద్రం గ్రామాల్లో

## పొలం పిలుస్తోంది



కూడేరు మేజర్ న్యూస్: స్థానిక కూడేరు మండల పరిధిలోని చోలసముద్రం, తిమ్మాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయ అధికారి శుభకర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో రైతులకు యూరియా వినియోగం, మట్టి నమూనా పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా రిసోర్స్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పద్మలత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికంగా యూరియాను వాడటం వలన మట్టి సారవంతత క్షీణించి, భవిష్యత్ పంటల ఉత్పాదకత దెబ్బతింటుందనివివరించారు. శాస్త్రీయ పద్ధతుల్లో, సాయిల్ హెల్త్ కార్డ్ సూచనల ప్రకారం ఎరువులను వాడితేనే పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయని రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా చోలసముద్రం గ్రామంలో 12.6 మెట్రిక్ టన్నుల యూరియాను పి.నారాయణపురం గ్రామంలో 6.3 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సాఫీగా పంపిణీ చేశారు. అర్హత కలిగిన ప్రతి రైతు తన అవసరానికి అనుగుణంగా యూరియాను పొందేలా చర్యలుతీసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారులు రైతు సేవా కేంద్ర ఇన్చార్జీలు అర్చనా, జయప్రకాశ్, రాజ్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ మురళి,చోలసముద్రం వడ్డే రాజు, గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి, రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, కూడేరు మండలంలో అన్ని రైతు సేవా కేంద్ర ఇన్‌చార్జీలతో కలిసి పంట భీమా సంబంధిత క్రాప్ కట్టింగ్ ఎక్స్‌పెరిమెంట్ శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ ఆశపాల్గొని, శాస్త్రీయ పద్ధతుల్లో క్రాప్ కట్టింగ్ ఎక్స్‌పెరిమెంట్లు నిర్వహించడం, డేటా సేకరణ ప్రాముఖ్యత పంట భీమా ప్రయోజనాలపై మార్గదర్శకాలు అందించారు.

## అనంతలో ఆడ శిశువు ఆక్రందనలు

▸▸ మొదటి పేజీ తరువాయి

లక్ష్మీ ఎక్కడికి చేరుకున్నారు. ఐసీడీఎస్ పీడీ మల్లెపోగు నాగమణి, డీసీపీఓ మంజునాథ్, టూ టౌన్ ఎస్.ఐ రుష్యేంద్ర, ఎస్.ఐ చైల్డ్ లైన్ సురేష్ తదితరులు రంగంలోకి దిగారు. శిశువును పరిశీలించారు అనంతరం పెద్దాసుపత్రి తరలించారు. బొడ్డూడ ని.. కళ్లు కూడా తెరవని నవజాత శిశువును అధికారుల బృందం అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రికి తరలించారు. డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత చొరవతో మెరుగైన వైద్యం అందించారు. ఉదయం ఎనిమిది గంటలకల్లా సమాచారం తెలిసిన వెంటనే డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత ఆస్పత్రికి చేరుకున్నారు. తనే స్వయంగా శిశువును పరీక్షించారు. వైద్యులతోనూ మరోసారి అన్ని రకాలుగా పరీక్షించారు. శిశువుకు అంటిన రక్తపు మరకలను శుభ్రం చేయించారు. నవజాత శిశు కేంద్రానికి తరలించారు. ప్రస్తుతానికి శిశువు ఆరోగ్యంగానే ఉందని, అయినా 72 గంటలు తమ పరిశీలనలోనే ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఆ తరువాత ఆస్పత్రిలోని అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ న్యూట్రిషన్ బోయ సాయిపల్లవి, కౌన్సిలర్ డా.రాధ, స్టాఫ్ నర్స్ బళ్లారి సుకన్య, ఇతర సిబ్బందితో మాట్లాడి..శిశువుకు కావలసిన పాలను అందించాలని సూచించారు. 72 గంటల తరువాత శిశువును ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని శిశు గృహకు తరలించినా అవసరమైన పాలు ఇక్కడి నుంచే అందిస్తామని డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత ఐసీడీఎస్ పీడీ నాగమణికి సూచించారు.

**ఎవరిదీ పాపం :** అప్పుడే పుట్టి..కనీసం రక్తపు మరకలు కూడా ఆరని..బొడ్డుని.. కళ్ళు కూడా తెరవని శిశువును వదిలిపెట్టేకి వారికి మనస్సు ఎలా వచ్చిందోనని అందరూ శాపనార్థాలు పెట్టారు. అసలు కారకులు ఎవరో గుర్తించాలని, ఘటనకు దారి తీసిన పరిస్థితులు తెలుసుకోవాలని కూడా అధికారులను పలువురు కోరారు. కారణాలు ఏమైనా శిశువును చంపకుండా..కనీసం ప్రాణంతోనైనా వదిలి పెట్టినందుకు వారికి రెండు చేతులతో మొక్కాలని పలువురు పేర్కొన్నారు. సకాలంలో స్పందించిన మహిళా పోలీస్ సుస్మిత, అంగన్వాడీ వర్కర్ అరుణ, ఆరోగ్య కార్యకర్త లక్ష్మీ సహా అధికారులందరికీ స్థానికులు అభినందించారు.

### సౌభాగ్య లక్ష్మిగా దర్శనమిచ్చిన...

## పెన్నహొబిలం ఉద్భవలక్ష్మి అమ్మవారు

▸▸ మొదటి పేజీ తరువాయి

పట్టు వస్త్రాలతో అం దంగా అలంకరించి, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి సౌభాగ్య లక్ష్మి రూపంలో కొలువైన ఊరగాద్రి చౌడేశ్వరి దేవి ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలమూలల నుంచి మహిళలు తరలివ చ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌకధాన్యపు డిపో డీలర్లకు కొత్త ఈ-పాస్ మిషన్ లను పంపిణి చేసిన ఆర్డీఓ

### డీలర్లు ప్రజల పట్ల సఖ్యతగా మెలగాలి...

### సమయపాలన పాటించి ప్రజలకు సమయానికి నిత్యావసరాలు పంపిణి చెయ్యండి- ఆర్డీఓ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయం నందు నూతన ఈ-పాస్ మిషన్ ల పంపిణి మరియు అవగాహన కార్యక్రమంలో భాగంగా, కళ్యాణదుర్గం ఆర్డీఓ డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల పట్ల డీలర్లు సఖ్యతగా మెలగాలని, వారికి సమయానికి ఇవ్వాల్సిన నిత్యావసరాలు పంపిణి చెయ్యాలి అని, ప్రతి నెల 60 సంవత్సరాలు పైబడిన వృద్దులకు రేషన్ బియ్యాన్ని డోర్ డెలివరీ చెయ్యాలి అని అన్నారు. స్టాక్ మొత్తం నిబంధనలకు అనుకూలంగా ఉంచాలి అని, కొత్త ఈ పాస్ మిషన్ పట్ల మొత్తం డీలర్లు పూర్తి స్థాయి లో అవగాహన పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమానికి హాజరు ఐన డీలర్లకు కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత బాబు ఈ పాస్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెర్వో భాస్కర్, సి ఎస్ డి టి దుర్గాప్రసాద్, టెక్నీకల్ అసిస్టెంట్ మహ్మద్, డీలర్లు జిలాన్ భాష, చంద్ర శేఖర్, మునీర్ బాషా, టిపి సురేష్, మండల డీలర్లు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న ముష్టూర్ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చినట్లు ప్రిన్సిపాల్ కే అష్రాఫ్ అలీ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు గురువారం ఏపీఎస్ ఎస్ డి సి సీడప్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాలో 12 కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా 117మంది నిరుద్యోగులు హాజరైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. జాబ్ మేళాలో 89మంది అర్హత సాధించి ఉద్యోగ అవకాశం పొందినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఎస్ డి సి జిల్లా అధికారి, సిబ్బంది, సీడప్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కాత్యాయనీ దేవి అలంకారంలో తగ్గు పర్తమ్మ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో వెలిసిన తగ్గుపర్తమ్మ శ్రీ కాత్యాయనీ దేవిగా అలంకారంలో దర్శనమి చ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తగ్గుపర్తమ్మ అమ్మవారకి తెల్లవారుజాము నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని అందంగా అలంకరించి శ్రీ కాత్యాయనీ దేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం వచ్చిన భక్తులు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## బ్రహ్మసముద్రం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఉమాదేవి



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం ఎంపీడీవో గా ఎం ఉమాదేవి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో మాట్లాడుతూ అనంతపురం జిల్లా పరిషత్ పరిపాలన అధికారినిగా గతంలో పనిచేశానని, పదోన్నతి పై బ్రహ్మసముద్రం ఎంపీడీవో గా వచ్చాను అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని అధికారులు ఆమె సూచించారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకోరా ఆమె అధికారులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా
# ప్రతి ఒకరూ అడుగులు వేయాలి

మొదటి పేజీ తరువాయి



బయట కూడా శుభ్రం చేసుకోవాలని, పరిశుభ్రత చేయడంలో మున్సిపల్ వర్కర్లకు ప్రజలు కూడా సహకారం అందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 3 లక్షల మొక్కలను నాటడం జరిగింది, నాటడమే కాదు వాటిని పరిరక్షించా లన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా 15 రోజులు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు అందరూ స్వచ్ఛత హీ సేవా.. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్మికులకు జిల్లా కలెక్టర్ పర్యావరణహిత బట్ట బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలతో మమేకమై కలెక్టర్ చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేసి చెత్తను ఏరివేశారు. అంతకు మునుపు పిల్లిగుండ్ల కాలనీ, కక్కలపల్లె కాలనీ గ్రామ పంచాయతీ సీతారాముల వారి గుడి సమీపంలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, సంపూర్ణ పోషన్ అభియాన్ కింద పౌష్టికాహార మాసోత్సవాల స్టాల్ ను కలెక్టర్ సందర్శించి, పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అక్కడే మొక్కను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అందరితో కలిసి స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజస్విని, రాష్ట్ర బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీదేవి, డిడిఒ శివలీల, ఎంపీడీవో దివాకర్, తహసిల్దార్ మోహన్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు హిదయతూ ల్లా, ప్రవీణ్ కుమార్, మండల వైద్యాధికారి మనోజ్,ఆర్ఐ సందీప్,రెడ్ సంస్థ భానుజా, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అయా శాఖల అధికారులు సచివాలయ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రంగు దుస్తులు ధరించి
## అసెంబ్లీకి హాజరైన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల, మేజర్ న్యూస్ : దేవి నవరాత్రుల ఉత్సవాలలు నాలుగవ రోజు శ్రీ కాత్యాయనీ దేవి ఆరాధన సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా మహిళా ఎమ్మెల్యేలు పసుపు రంగు దుస్తులను ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,పెనుగొండ ఎమ్మెల్యే మంత్రి సవితమ్మ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నవరాత్రి వేడుకల్లో భాగంగా పసుపు రంగు దుస్తులు ధరించడం వల్ల సంతోషం, ఆనందం, శుభం లభిస్తాయని మన పూర్వీకులు చెప్పిన మాటలను తాము పాటించిచామని తెలిపారు. శరన్నవరాత్రులు సందర్భంగా నిత్యం అమ్మ వారికి ఇష్టమైన రంగుల్లోనే పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీ కి రావడం అందరిని ఆకట్టుకుంది. ఇలా రోజు మహిళా ఎమ్మెల్యేలు క్రమం తప్పకుండా దుర్గా దేవి నవరాత్రుల సమయంలో ఇష్టమైన దుస్తుల్లో అసెంబ్లీకి హాజరుకావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని మహిళా ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.



## జంబుగుంపలలో యూరియా పంపిణీ

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జన్న గుంతల గ్రామంలో రైతులకు గురువారం ఏరియా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు సబ్సిడీతో అందిస్తున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని జమ్మికుంట గ్రామంలో గురువారం పంపిణీ చేశారు. పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల రైతులకు ఏరియాలో అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ధనంజయులు, మండల ఏఈఓ గుణశేఖర్, రైతు సేవకేంద్రం సిబ్బంది వెంకటేష్ నాయక్, టి విజయ్, రమ్య, స్థానిక టీడీపీ నాయకులు ఈరన్న, వెట్టి హనుమంతరాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనికరం లేని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సిబ్బంది

### వైద్యం అందక మృత్యువు వడికి చేరుకున్న గుర్తు తెలియని వ్యక్తి

**చోద్యం చూసిన క్యాజువాలిటీలోని నర్సింగ్ సిబ్బంది**

**ఓపికి వెళ్లాలని ఉచిత సలహా**

**మానవత్వం చాటుకునే దమ్మీ అధికారులు.....**

**మౌనం వీడాలి...**

**విధుల పట్ల అంకితభావం లేని డొంక తిరుగుడు వ్యవహారం...**



అనంతపురం, మేజర్ న్యూస్ నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం అందక ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన హృదయ విదారకమైన సంఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గత కొన్ని రోజుల క్రితం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో మధ్య వయస్కుడైన ఓ వ్యక్తిని సందర్శకుల వసతి కేంద్రం వద్ద వదిలి వెళ్లారు. కనీస కనికరం లేని వైద్య సిబ్బంది వైద్యం అందించడం దేవుడెరుగు కనీసం అతనిని పట్టించుకున్న పాపాన కూడా పోలేదు. కానీ కొందరు మాత్రం తామే ఆసుపత్రిని మోసుకు తిరుగుతున్నామని అత్యంత దౌర్భాగ్యంగా ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప ఆసుపత్రిలో జరుగుతున్న దారుణాలపై కనీసం నోరు కూడా మెదపని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. తమ విధులు తాము నిర్వర్తించుకుండా ఏసీ గదులను వదలని దుర్భరమైన అధికార యంత్రాంగం పాలన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొనసాగుతోందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్న ఆసుపత్రిని బాగుపరిచే అధికారులు లేకపోవడం దౌర్భాగ్యం అని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**మానవత్వం చాటుకునే అధికారులు కరువయ్యారు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అయ్యో వైద్యం అందించండి మహాప్రభు అంటే ఆదుకునే వారే కరువయ్యారు. గురువారం ఉదయం ఓ వ్యక్తి చివరి క్షణాలు లెక్కేసుకుంటున్నాడు. దీంతో గమనించిన స్థానికులు క్యాజువాలిటీకి సంబంధించిన నర్సింగ్ సిబ్బందికి విషయాన్ని తెలియజేశారు. దీంతో సదరు నర్సింగ్ హెడ్ నర్స్ కనీస కనికరం లేకుండా ఇలాంటి కేసులు ఇక్కడ చూడరని ఓపికి వెళ్లాలని ఉచిత సలహాను అందించింది. దీంతో సదరు వ్యక్తి కనీస వైద్యం అందకుండానే తన తుది శ్వాసను విడిచాడు. కేవలం ఫోటోలకు ఫోజులు ఇచ్చి ఆసుపత్రి ప్రాంగణంలో వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్న వారి పట్ల కనీస కనికరం కూడా ప్రదర్శించని ఆ అధికారులు ఏమి చేస్తున్నారంటూ తీవ్రమైన ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వైద్యం అందించండి మహాప్రభో అంటూ ట్రాన్స్ జెండర్లు సైతం ఆసుపత్రి ప్రాంగణంలోని గైనిక్ విభాగంలో ఆందోళన చేపట్టిన కనీస కనికరం చూపించని వైద్యులు, వైద్య సిబ్బందిపై సదరు ఉన్నతాధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న నేపథ్యంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తన దుకాణం తెరిచి పెట్టారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా కీలక విభాగాల నుంచి భారీ మొత్తంలో మామూళ్లను వసూలు చేస్తున్నారంటూ 20 రోజులలోనే సదరు ఉన్నతాధికారి ఆయనకు తోడ్పాటు అందిస్తున్న మరో అధికారి యథేచ్ఛగా ఆసుపత్రిని దోచుకోవడమే లక్ష్యంగా తమ కార్యకలాపాలను చేస్తున్నారు. వీరికి వత్తాసు పలుకుతూ కొందరు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి అంటే దేవాలయం అనే అంశాన్ని పక్కనపెట్టి ఎలాంటి నీచమైన వ్యవహారం జరిగిన కనీసం నోరు మెదపని దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొనసాగుతోంది. వైద్య సేవలను అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిన సదరు హెడ్ నర్స్ పై చర్యలు తీసుకుంటారా లేక షరా మామూలుగానే నోరు మూసుకొని ఊరుకుంటారా అనేది వేచి చూద్దాం..

## రోడ్డు ప్రమాదమా.. హత్యనా..?

మొదటి పేజీ తరువాయి



మృతి ఎంతగానో కలచివేసిందని గుంతకల్లు మాజీ శాసనస భ్యులు వై వెంకట్రామిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. జీ కొట్టాల గ్రామంలో మృతిని ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంఘటనపై విచారణను వేగవంతం చేయాలన్నారు. ఈ మృతి పట్ల నిజానిజాలను వెంటనే నిగ్గు తేల్చాల న్నారు. వైసీపీ యువ నాయకుడు మృతిలో నిందితులపై చట్టపరమైన చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేశారు.

**అనవసరమైన ఆరోపణలు చేయొద్దు : రాజు, ఇంచార్జ్ సీఐ, పామిడి.**

వైసీపీ యువ నాయకుడు దేవన సతీష్ రెడ్డి మృతి పట్ల అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టినట్లు ఇంచార్జ్ సీఐ రాజు పేర్కొన్నారు. పోస్టుమార్టం నివేదికలో వాస్తవాలువెలుగులోకి వస్తాయన్నారు. ఈ మృతి పట్ల అనవసరంగా ఎవరూ ఎలాంటి ఆరోపణలు చేయవద్దని, దర్యాప్తునకు సహకరించాలని ఆయన సూచించారు.

## అబద్ధాల బాబు పాలనలో అన్నీ కోతలే

**బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ లో మున్సిపల్ చేర్ పర్సన్**



రాయదుర్గం, మేజర్ న్యూస్: అబద్దాలు చెప్పి గద్దెనెక్కిన చంద్రబాబు పాలనలో ఆయన ఇచ్చిన హామీలతో పాటు సూపర్ సిక్స్ పథకాల్లోను కోతలేనని మున్సిపల్ చేర్ పర్సన్ పొరాలు శిల్ప అన్నారు. పట్టణంలోని 6,7 వార్డుల్లో ఆమె పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాలు శివతో కలిసి గురువారం బాబు ష్యూరిటీ... మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్నడూ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ఒకవేళ చేసినా అందులో ఏదో ఒక కొర్రీ పెట్టి కోతలు విధించి, దాన్ని సమర్థించుకోవడం వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. అరకొరగా చేసిన పథకాలను తన అనుకూల మీడియా ద్వారా గొప్పగా ప్రచారం చేసుకోవడం, ప్రజలను మభ్యపెట్టడం ఆయన నైజం అని విమర్శించారు. 149 హామీలిచ్చి అందులో కొన్ని పథకాలు మాత్రం అమలు చేసి అన్నీ చేశామంటూ సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మరెన్నో భూటకపు మాటలు చెబితే నమ్మొద్దని ఆమె ఇంటింటా వివరించారు. ఒకసారి గత ఐదేళ్లలో జగనన్న చేపట్టిన పథకాలు, క్యాలెండర్ ప్రకారం పథకాలను అమలు చేసిన తీరును గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శారద లక్ష్మి, శివపుత్ర, పొరాలు గోవిందరాజులు, కో ఆప్షన్ సభ్యులు నజీర్, నాయకులు గోల్డ్ ఇస్మాయిల్, రఘురాం, తిమ్మరాజు, అరవా శివప్ప, బంగి రమేష్, కొలిమి ఆనంద్, కొండాపురం బషీర్ అహమ్మద్, బోర్వెల్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పోషణ మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పోర్టర్ లైన్ 1 అంగన్వాడి సెంటర్ నందు అంగన్వాడి టీచర్లకు సూపర్వైజర్ జె పద్మావతి అవగాహన కల్పించడం జరిగింది. ఉబకాయం, ఆరోగ్యకరమైన జీవన శైలి, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పిల్లల వయసుకు ఎత్తుకు తగిన బరువు కంటే ఎక్కువగా ఉండడాన్ని పిల్లల్లో ఉబకాయం అంటారన్నారు. పిల్లల్లో ఉబకాయం రావడానికి కారణాలు ఎక్కువగా జంక్ ఫుడ్, సాఫ్ట్ డ్రింక్స్, స్వీట్స్ తినడం, శారీరక శ్రమ లేకపోవడం, పిల్లలకు ఆటలకు బదులు మొబైల్ ఫోను, టీవీ వీడియో గేమ్స్ ఎక్కువగా చూడడం, బాల్యంలో వచ్చే ఉబకాయాన్ని నివారించడానికి పిల్లల్లో ఆహారపు అలవాటు మార్చాలని, పండ్లు, కూరగాయలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. తక్కువగా ఆయిల్ ఫుడ్ జంక్ ఫుడ్ తీసుకోవాలని, అలాగే ఆహారంలో చక్కెర, నూనె వినియోగం తగ్గించాలని అంగన్వాడీ టీచర్స్ కు తెలియజేశారు.

## జిల్లా స్థాయి స్కేటింగ్ క్రీడా పోటీల్లో మెరిసిన
# అనంత ఆణిముత్యం అమీనా తాజ్




**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని పాత ఊరుకు చెందిన చిన్నారి ఎక్కలురు అమీనా తాజ్ అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉంటున్న స్కేటింగ్ అకాడమీ లో నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్ క్రీడా పోటీలలో ఈ పోటీల్లో అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు,వెండి మెడల్స్ ను సాధించింది. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల లోపు ఉన్న కేటగిరీలో భాగంగా రింగ్ వన్ , రింగ్ టు విభాగాల్లో వరుసగా రెండు వెండి, బంగారు పథకాలను, సాధించింది, అత్యుత్తమ ప్రతిభను కనబరిచి వరుసగా పథకాలతో ముందుకు దూసుకెళ్తోంది. జిల్లా నుంచి రాష్ట్ర జోనల్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో వరుసగా విజయాలను సాధించింది. చిన్నారిని అత్యుత్తమంగా తీర్చిదిద్ది దిన కోచ్ నాగేంద్ర అందిస్తున్న ప్రత్యేక శిక్షణ చిన్నారి మెడల్స్ సాధించడంలో ప్రత్యేకంగా గుర్తింపును అందిస్తోంది. అమీనా తాజ్ ప్రస్తుతం నగరంలోని శ్రీ చైతన్య పాఠశాలలో రెండవ తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యంతో పాటు తల్లితండ్రులు చిన్నారిని అభినందించారు. చిన్నారి మరిన్ని మెడల్స్ సాధించాలని పిలుపునిచ్చారు.

## వాహనాల వేలంలో
# రూ.1,23074 ప్రభుత్వానికి ఆదాయం

### 60కేసుల కర్ణాటక మద్యం, 8 కేసులు నాటుసారా ధ్వంసం చేసిన ఎస్ఐ లోకేష్, ఎక్సైజ్ సీఐ సునీల్

### అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు - సూపరింటెండెంట్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** అక్రమ మద్యం తరలిస్తున్న వాహ నాలను, శుక్రవారం కంబదూరు సివిల్ పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహ నాలను వేలం వేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వాహనాల వేలం ద్వారా 1,23074 రూపాయలు వచ్చాయని ఎస్ఐ లోకేష్, ఎక్సైజ్ సునీల్ పేర్కొన్నారు. ఎక్సైజ్ సివిల్ పోలీసులు కలిసి పట్టుబడ్డ మద్యం 60కేసుల కర్ణాటక మద్యం, 8 క్యాన్లు నాటు సారాను జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రేవతి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎక్సేజ్ సూపర్డెంట్ రేవతి సుబ్రమణ్యం మాట్లాడుతూ 9వాహనాలు వేలం వెయ్యగా ఎనిమిది వాహనాలు పోటీ దారులు అధిక ధరలకు వేలంలో చేజిక్కించుకున్నారన్నారు. ప్రభుత్వానికి జీఎస్టీతో కలిపి 1,23074 రూపాయలు వచ్చిందన్నారు. కర్ణాటక మద్యం, నాటు సారా తదితర ప్రభుత్వ వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు చేపడితే క్రిమినల్ కేసులు తప్పవని ఆమె హెచ్చరించారు. అనంతరం ఆమె కల్లు దుకాణాలు తనిఖీ చేసి, కల్లు దుకాణంలో శాంపుల్స్ తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసులు, సివిల్ పోలీసులు ఎక్సైజ్ కానిస్టేబుల్స్ కంబదూరు స్టేషన్ ఎస్సై వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామం లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో, మారెమ్మ ఆలయంలో, బెలుగుప్ప తాండలోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి, కాత్యాయని దేవి అలంకరణలో పూజలు అందుకున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా గురువారం అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి హెూమాలు అనంతరం అమ్మవారికి శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, కాత్యాయనీ అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. విజయదశమి వరకు అమ్మవారికి రోజు ఒక్క అలంకరణ తో దుర్గామాత పూజలు అందుకుంటారనీ, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

# ఎమ్మెల్యే దగ్గుపాటి పేరుతో సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు

### టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే సోషల్ మీడియా టీం

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** ఎమ్మెల్యేపై కుట్రలో భాగంగా ఇలా చేస్తున్నారన్న సోషల్ మీడియా టీం వెంటనే వారిని గుర్తించి.. తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై గత కొన్ని రోజులుగా చేస్తున్న కుట్రలు ఆగడం లేదు. తాజాగా ఆయన పేరు మీదుగా సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు సృష్టించి పోస్టులు పెడుతున్నారు. దీనిని గుర్తించిన ఎమ్మెల్యే దగ్గుపాటి సోషల్ మీడియా టీం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇవాళ ఉదయం ఎమ్మెల్యే కార్యక్రమాలు ట్విట్టర్ లో పోస్ట్ చేస్తున్న క్రమంలో ఈ ఫేక్ అకౌంట్లు కనిపించాయి. వెంటనే గుర్తించి సోషల్ మీడియా టీం సభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నకిలీ అకౌంట్ ద్వారా పెట్టిన పోస్టులను ఎమ్మెల్యే పరిశీలించిన తర్వాత అవి తన పోస్టులు కాదన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. దీంతో సోషల్ మీడియా టీం సభ్యులు ప్రజలకు, కార్యకర్తలకు ఈ సమాచారాన్ని




తెలియజేశారు. అనంతరం ఈ విషయంపై టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒరిజినల్ ట్విట్టర్ అకౌంట్ Prasad Daggupati @PrasadDOfficial గా ఉందని.. కానీ Daggupati Prasad @Prasadoficial అని ఫేక్ ID క్రియేట్ చేసి అందులో సంబంధంలేని విషయాలను పోస్ట్, చేసినట్టు సీఐకి వివరించారు. ఉద్దేశ్యపూర్వకంగానే గొడవలు సృష్టించడానికి ఇలా చేస్తున్నారని తెలిపారు. వెంటనే ఫేక్ అకౌంట్లను తొలగించి వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫేక్ ఐడీ నుంచి వస్తున్న పోస్టులకు ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. వీటిని ఎవరూ నమ్మవద్దని ప్రజలను, టీడీపీ కార్యర్తలను కోరారు. ఇటు పోలీసులు కూడా ఈ నకిలీ అకౌంట్లు క్రియేట్ చేసిన వారి కోసం దర్యాప్తు చేపట్టారు.

# నూతన ఉపాధ్యాయులు పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత మీదే

## ఎమ్మెల్యే సురేంద్రబాబు

### డీఎస్సీ నియామక పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### సురేంద్రబాబు కోచింగ్ వల్లే ఇంత మందికి ఉద్యోగాలు - నూతన డీఎస్సీ ఉపాధ్యాయులు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** నూతన ఉపాధ్యాయులు ఉద్యోగం చేపట్టిన తర్వాత పిల్లలకు చదువు చెప్పి తీర్చిదిద్దే బాధ్యత మీదేనని నూతన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించారు. కళ్యాణదుర్గంలో చాలామంది ఉపాధ్యాయులు నియామకం జరగడం నాకు చాలా సంతృప్తినిస్తుందని సురేంద్రబాబు నూతన ఉపాధ్యాయులతో అన్నారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ ఉన్నత చదువు చదువుకోవడమే కాదు అంతటి చదువు చెప్పే ఉపాధ్యాయ స్థానానికి వచ్చిన ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ కర్తవ్య నిర్వహణ చేపట్టి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని, వైసీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెగా డీఎస్సీని ఆపలేకపోయారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. అమరావతిలోని సచివాలయం సమీపంలో జరిగిన మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో గురువారం సాయంత్రం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి నియోజకవర్గానికి చెందిన పలువురు డిఎస్సీకి ఎంపిక కావడంతో వారికి ఎమ్మెల్యే అమిలినేని చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో ప్రతి ఏటా డీఎస్సీ అంటూ ఉద్యోగార్థులను



మోసం చేసిందని నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీతో వారి కల సాకారమైందన్నారు. ప్రభుత్వంలో నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. కనీసం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని విమర్శలు చేశారు. కానీ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కచ్చితంగా ఒక మెగా డీఎస్సీ తోనే మీ ముందుకు వస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే 15 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కానీ మెగా డీఎస్సీ పూర్తయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో వైసిపి పరోక్షంగా కోర్టు కేసుల ద్వారా అడ్డుకోవాలని చూసిందన్నారు. 150 రోజుల్లో 150 కేసులు వేసిన మెగా డీఎస్సీని ఆపలేకపోయారన్నారు. మంత్రి నారా లోకేష్ డీఎస్సీ పై ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 15 డీఎస్సీలు జరిగితే టీడీపీ హయాంలోనే 14 జరిగాయన్నారు. టీడీపీ హయాంలో 2 లక్షల మంది టీచర్లను నియమించారంటే విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో అర్థమవుతుందన్నారు. వైసీపీలో లాగా విద్యను రాజకీయం చేయకుండా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక సంస్కరణలతో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించేలాగా చర్యలు తీసుకుంటామని, నవంబర్ లో మరోసారి టెట్ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనపై ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే అమిలినేని చొరవతో చురుగ్గా సాగుతున్న పోలేపల్లి బీటీపి రోడ్డు పనులు

### వేపులపర్తి క్రాస్ నుంచి పోలేపల్లి వరకు 4కిలోమీటర్లు రూ.1.20కోట్లతో తారు రోడ్డు నిర్మాణ పనులు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా గుంతల మయమైన రోడ్డుతోనే నానా అవస్థలు పడ్డ పలు గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యేగా అమిలినేని సురేంద్ర బాబు రావడంతో పరిస్థితి మారిపోయింది. ఎన్నికల సమయంలో ప్రతి గ్రామంలో పర్యటించిన అమిలినేని సురేంద్ర బాబు వీటన్నింటిని గుర్తుంచికుని గెలిచిన వెంటనే ప్రతి గ్రామానికి రోడ్లు వేయించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచే కాకుండా నాబార్డు ద్వారా కూడా ప్రయత్నాలు చేసి రోడ్లకు నిధులు తీసుకువచ్చారు. బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి క్రాస్ నుంచి పోలేపల్లి గ్రామం వరకు 4 కిలోమీటర్ల రోడ్డు నాబార్డు ద్వారా రూ.1.20 కోట్ల రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తారు రోడ్డు పనులు శరవేగంగా, చురుగ్గా సాగుతున్నాయి. దీంతో మరి కొన్ని రోజుల్లో ఈ ప్రాంతంలోని గ్రామాల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తొలగిపోనున్నాయి. దీంతో సమీప గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### ఉరవకొండలో ఏక్ దిన్.. ఏక్ ఘంట.. ఏక్ సాత్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించాలని ఇన్చార్జ్ ఎంపీడీవో శంకర్, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. గురువారం మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం వద్ద ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంటిని ఏ విధంగా శుభ్రం చేసుకుంటామో అంతే బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుర్తు చేశారు. ప్రజలు పరిశుభ్రత చర్యల్లో పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని సూచించారు. పాత బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో శ్రమదానంలో భాగంగా పారిశుద్ధ కార్మికులతో కలిసి మండల పరిషత్, పంచాయతీ అధికారులు, సిబ్బంది చీపురుపట్టి వ్యర్థాలను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత తీసుకుంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఏ నారాయణపురం, కామారుపల్లిలో రైతులకు యూరియా పంపిణీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం ఏ. నారాయణపురం, కామారుపల్లి గ్రామ పంచాయతీలలోని రైతు సేవ కేంద్రాలలో ఏఈఓలు మల్లికార్జున, భాగ్యశ్రీ ఆధ్వర్యంలో రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ, జిల్లా జాయింట్ కలెక్టర్, జెడిఎ, ఏడిఏ, ఏవో ఆదేశాల మేరకు యూరియా ప్యాకెట్లను గురువారం పంపిణీ చేశారు. ఏ.నారాయణపురం రైతు సేవ కేంద్ర పరిధిలో 140 బ్యాగులు, కామారుపల్లి రైతు సేవ కేంద్ర పరిధిలో 140 బ్యాగులు యూరియా పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులు పంట సాగుకు యూరియాను మోతాదు మేరకే వాడాలని, నానో యూరియా, కాంప్లెక్స్ ఎరువులు వాడకంపై దృష్టి పెట్టాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రీవిద్య, రేష్మ, ఏ నారాయణపురం టిడిపి నాయకులు భాగ్యరాజు, ఆదినారాయణ, కేశవరెడ్డి, సత్యనారాయణ, రాము రైతులు కామారుపల్లి టిడిపి నాయకులు పరశురాం, ఎల్లప్ప, నారాయణస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై సీఎం చంద్రబాబు, రాప్తాడు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

### – దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో కూటమి ప్రభుత్వం ఆమోదించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీలలో వెనుకబడిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణతోనే న్యాయం జరుగుతుందని, సమాన అవకాశాలు లభిస్తాయిని అనేక సంవత్సరాలుగా జరుగుతున్న పోరాటాలను గుర్తించి మొదటిసారిగా 2002లో, మళ్లీ ఇప్పుడు 2025లో రెండవసారి ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని కొనియాడారు. వర్గీకరణ అమలుతో మాదిగలకు విద్య, ఉద్యోగ రంగాలలో సమాన అవకాశాలు లభించి ఆర్థిక, సామాజిక అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. వర్గీకరణతో మాదిగలు ఎల్లప్పుడూ చంద్రబాబు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని ముత్యాలు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి .. వర్గీకరణ అమలుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాప్తాడు నియోజకవర్గం లో కూడా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు మాదిగలు అండగా ఉంటారని ఏపీ ముత్యాలు తెలియజేశారు.

# కదిరి కొండ చుట్టూ భక్తులు గిరి ప్రదర్శన



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి వద్దనున్న శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి (కదిరి కొండ) చుట్టూ భక్తులు గురువారం స్వామివారు పుట్టిన రోజైనా స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు గిరి ప్రదర్శన చేశారు. కదిరి కొండ వద్దనున్న స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం భక్తాదులు నామస్మరణ చేస్తూ గిరి ప్రదర్శన గావించడం జరిగింది. రోజురోజుకు స్వామి వారి గిరి ప్రదర్శన పాల్గొనేందుకు భక్తులు వస్తున్నారు. గిరి ప్రదర్శన పాల్గొనేందుకు భక్తుల సౌకర్యార్థం రహదారి సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్ర తినిధులు చర్యలు తీసుకోవాలని భక్తుల కోరుతున్నారు. గిరి ప్రదర్శనలో ప్రతి ఒక్కరికి శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సేవా సమితి సభ్యులు స్వామి వారి ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ధన్య వాదాలు తెలియజేశారు.

# గాయత్రి రూపంలో దర్శనమిచ్చిన పెద్దమ్మ అమ్మవారు



కొత్తచెరువు, మేజర్ న్యూస్ : కొత్తచెరువు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ స్వామి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు పెద్దమ్మ స్వామి భక్తులకు గాయత్రి దేవి రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మ వారికి టెంకాయలు కర్పూరం, కానుకలు సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

# ఎస్పీని కలిసినా టిడిపి మైనార్టీ నాయకులు



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండల పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేశారు శ్రీ సత్య సాయి జిల్లా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ సతీష్ కుమార్. టిడిపి మైనార్టీ నాయకులు నాసిర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి కార్యాలయంలో ఘనంగా దీన్ దయాల్ జయంతి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి 109 వ జయంతి సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ ఆదేశాల ప్రకారం జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలేష్ అధ్యక్షతన బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, ఎమ్మెస్ పార్థసారథి విచ్చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారు ఏకాత్మతా మానవతావాదం అనే మహోన్నత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆధ్యాత్మికతనే ఆలంబనగామనిషి మనీషిగా ఎదగడమే లక్ష్యంగా దేశ సేవనే జీవిత పరమావధిగా కార్యకర్తల మనోహృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాల్ అని అయన చూపిన మార్గంలోనే అంత్యోదయ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ఏకాత్మ మానవతావాదాన్ని ప్రవచించి, అంత్యోదయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తలు స్మరించుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తలుపుల గంగాధర్, జిల్లా సేవ పక్షోత్సవాల కన్వీనర్ రామోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ గౌడ్ సాకే ఓబులేష్, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్ వైట్ల, జిల్లా కోశాధికారి సురేంద్రబాబు జిల్లా కార్యదర్శి కుసుమ జయరాం జిల్లా కార్యవర్గ సభ్యులు సోకే రామాంజనేయులు, గాయత్రి యాదవ్, బీజేపీ నాయకులు బాలగంగాధర్, నారాయణ, రామాంజినాయక్, మధుసూదన్ రాజేష్ , రూరల్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ భాస్కర్, సోషల్ మీడియా కో కన్వనర్ మేదర్ శ్రీనివాసులు, వివిధ మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమాయకులపై అక్రమ కేసులు ఎత్తివేయండి అధ్యక్షా..!!

### – లాకప్ డెత్ విచారణ జరిపించండి..
### – అసెంబ్లీలో మంత్రిని కోరిన ఎమ్మెల్యే జెసి



తాడిపత్రి, మేజర్ న్యూస్: అమాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయండి అధ్యక్ష అంటూ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మంత్రిని కోరారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. గడిచిన ఐదు సంవత్సరాల్లో కాలంలో నాపై మా తండ్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పై దాదాపు 150 నుండి రెండు వందల కేసులు మాపై పెట్టడం జరిగిందన్నారు. అయితే అభం శుభం తెలియని యువతపై అక్రమ కేసులు బనాయించి వారిని ఇబ్బందులకు గురి చేశారన్నారు. కేవలం జన్మనిచ్చిన తల్లిదండ్రులు మన పార్టీ జెండా మోసినందుకే వారి కుమారులపై కాలేజీలో చదువుకుంటున్న ఒక విద్యార్థి సెలవులపై ఇంటికి వస్తే అతనిపై అక్రమ కేసు బనాయించి కాలేజీలో సీట్ రద్దు చేయించడం జరిగింది. అలాగే ఐటీ కంపెనీలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగిపై అక్రమ కేసు బనాయించి ఉద్యోగం కోల్పోయే విధంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు అన్నారు. అలాగే ముఖ్యంగా గత వైసిపి ప్రభుత్వం లో తాడిపత్రిలో డిఎస్పీగా విధులు నిర్వహించిన విఎన్ కే చైతన్య ఆధ్వర్యంలో లాకప్ డెత్ జరిగిందన్నారు. అయితే పోలీసులు కుటుంబ సభ్యులను మభ్యపెట్టి సహజ మరణంగా సృష్టించి కేసు లేకుండా చేయడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో కలిసి కోర్టులో మెజిస్ట్రేట్ ఎదుట వాంగ్మూలం ఇవ్వడం జరిగింది అన్నారు. కచ్చితంగా ఈ రెండు విషయాలపై మంత్రి స్పందించాలని అసెంబ్లీ ముఖంగా స్పీకర్‌కు విన్నవించారు.

# కదిరి డిపో ఉద్యోగి కుమార్తెకు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు..



కదిరి, మేజర్ న్యూస్: కదిరి ఆర్టీసీ డిపో నందు డ్రైవర్ గా పని చేయుచున్న సి.రహంతుల్లా కుమార్తె అఫ్రీన్ కు 2025లో 10 వ తరగతి లో 596 మార్కులు వచ్చాయి. ఈమెకు క్రెడిట్ కోప రేటివ్ సొసైటి లో రాష్ట్రములోని అన్ని డిపోలలో కెల్లా ఉత్త మంగా రెండవ ర్యాంకు సాధించారు. గురువారం విజయ వాడలో జరిగిన సిసిఎస్ రాష్ట్ర మహా సభ నందు విద్యార్థినీ అఫ్రీన్ కు ఏపిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరు మలరావు నుండి ప్రసంశా పత్రంతో పాటు రూ.1500 నగదును ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు విజయ రత్నం, సిసిఎస్ వైస్ చైర్మెన్ నాగేంద్ర ప్రసాద్ లు, సంఘ కార్యదర్శి తలాటం త్రాసుల నుండి అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమములో పాలకవర్గ సభ్యులు వినోద్ కుమార్, కదిరి డిపో సిసిఎస్ డేలిగేట్లుఎన్.వి.రమణ, సి.సుబ్బారెడ్డిలు వున్నారు. కదిరి డిపో కు పేరు ప్రతిష్టలు తెచ్చిన చిన్నారి అఫ్రీన్ కు కదిరి డిపో ఉద్యోగులు బైరిశెట్టి, అశ్వర్థమయ్య,రామచంద్ర,రవీంద్ర మాజీ డేలిగేట్ హరిమోహన్ తదితరులు శుభా కాంక్షలు తెలియజేశారు.

# మాజీ సీఎంను కలిసిన ఇంచార్జ్ ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్: వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈర లక్కప్ప మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి ఈరలకప్పను ఆత్మీయంగా పలకరిస్తూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# మంజుల వెంకటేష్‌కు బిజెపికి సంబంధం లేదు

### – బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గుంతకల్లు పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను చించి వేసి..... ఆర్యవైశ్యులను దుర్భాషలాడిన గుంతకల్లు పట్టణముకు చెందిన మంజుల వెంకటేష్ కు బిజెపి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గుంతకల్లులో జరిగిన ఘటనతో మంజుల వెంకటేష్, మిత్రబృందంపై గుంతకల్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు బిజెపి రాష్ట్ర, జిల్లా పార్టీ కు ఫిర్యాదులు చేశారన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల సూచనల మేరకు బిజెపిలో మంజుల వెంకటేష్ కు ఎలాంటి బాధ్యతలు లేవని, వారిని పార్టీ నాయకుడిగా గుర్తించడం లేదని, భవిష్యత్తులో వారు చేసే చర్యలకు బిజెపికి ఎలాంటి సంబంధం ఉండదని కొనకొండ్ల రాజేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# రాష్ట్రంలో తాడిపత్రి మున్సిపాలిటీకిమొదటి స్థానం

### – 8 స్టార్స్ రేటింగ్ ర్యాంక్

తాడిపత్రి, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో తాడిపత్రి మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ తెలిపారు. శానిటేషన్ విభాగానికి సంబంధించి డోర్ టు డోర్ కలెక్షన్, సెగ్రిగేషణ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, లెగసి వేస్ట్ మేనేజ్మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అలాగే రెవెన్యూ విభాగంలో ఆస్తి పన్ను, కొళాయి పన్ను మొత్తాలను కలెక్ట్ చేయడం, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి ఫంక్షనల్ హౌస్ హోల్డ్ టాప్ కనెక్షన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణ, వీధి దీపాలు, రహదారుల నిర్వహణ, వాటర్ సప్లై మొదలగు అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తాడిపత్రి మున్సిపాలిటీ 8 స్టార్ రేటింగ్ కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేందుకు సహకరించిన పట్టణ ప్రజలకు, మున్సిపల్ సిబ్బందికి, శానిటేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి లకు అభినందనలు తెలియజేశారు.

# సౌర విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

**-రామగిరి వాసులు గర్వపడే ఒక చారిత్రక కార్యక్రమం ఇది..**
**- కలెక్టర్ శ్యాం ప్రసాద్**
**-ఎంతోమందికి ఉపాధి అవకా శాలు..**





**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం రాజస్థాన్ రాష్ట్రం బాన్సువార నుంచి అణు, పునరుత్పాదక, విద్యుత్ ప్రసరణ, రైల్వే మరియు ప్రజా మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంలో భాగంగా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి ) ఆధ్వర్యంలో... శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలంలో 1047 ఎకరాలలో నిర్మించనున్న 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గురువారం వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, ధర్మవరం ఆర్డీఓ ఏ.మహేష్, సెకి ఈడి శివ శంకర్ నాయుడు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.వర్చువల్ గా సోలార్ మెగా పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేసిన అనంతరం... కార్యక్రమ సభా వేదికలో తెలుగు, ఇంగ్లీష్, హిందీలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కలెక్టరు ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబుతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూదేశంలో రామగిరి వాసులు గర్వపడే ఒక చరిత్రాత్మక కార్యక్రమం ఇదని పేర్కొన్నారు. రామగిరి వాసులు ఎంతో అదృష్టవంతులు అని రామగిరి పేరులో ఉన్న శ్రీరాముడు సూర్యవంశానికి చెందినవారు. ఆ సూర్యుని ద్వారానే సోలార్ ఎనర్జీని తీసుకోవడం జరుగుతోంది. కాబట్టి ఆ సూర్యుడు, శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడు రామగిరి ప్రజలపై ఉంటాయని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తెలిపారు.అలాగే సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వీసీ అండ్ ఎండి కమలాకర్ బాబు మాట్లాడుతూ... వర్షాభావం ఉండడం, పంటలు లేకపోవడం, భూములు ఎక్కువగా ఉండడం వల్ల రాయలసీమ ప్రాంతంలో భూమి ఎక్కువగా ఉంది. అందులోనూ పుట్టపర్తి జిల్లా రామగిరి ప్రాంతంలో 1047 ఎకరాలలో 300 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని ప్రధాన సంకల్పించడం ఈ ప్రాంత వాసుల అదృష్టం. తద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో వారికి దాదాపు 1000 మందికి ఉపాధి లభిస్తుంది అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సోలార్ ఏర్పాటులో బాగా కృషిచేసిన అచీవర్స్ కు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.అలాగే కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ తో పాటు బహుమతులను కూడా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవి, సెకి అధికారులు, సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతే మానవ ఆరోగ్యానికి పునాది

**- మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు**




**శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** పరిసరాలను పరిశు భ్రత పాటించినప్పుడే మానవ ఆరోగ్యానికి పునాదిగా నిలుస్తుందని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, గురువారం ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్ వాటర్ ట్యాంక్ వద్ద పార్కులో స్వచ్ఛత హి 2025 సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా పాల్గొని చెత్తను సేకరించి, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచితేనే ఆరోగ్య వంతమైన సమా జం ఏర్పడుతుందని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయ కుండా సరైన రీతిలో నిర్వహిస్తే అనారోగ్య సమస్యలు తగ్గు తాయన్నారు. శుభ్రత ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, సమాజానికి చేయాల్సిన ముఖ్యమైన సేవ కూడా అని అన్నారు. హరీష్ బాబు పిలుపు మేరకు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పార్కులో స్వచ్ఛత కార్యక్రమంలో చురుకుగా పాల్గొని చెత్త సేకరణ, మొక్కల సంరక్షణ పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాధాన్యం, వ్యాధుల నివారణలో శుభ్రత పాత్ర గురించి వివరణాత్మకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు..

**అమ్మవారి ఆశీర్వాదం పొందిన జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజ, మాజీ మేయర్ మదమంచి స్వరూప**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేవిఎల్ మురళీధర్ నేతృత్వంలో పాలకవర్గం సిబ్బంది సహకారంతో నిర్వహిస్తున్న దసరా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జెడ్పి చైర్పర్సన్ బోయ గిరిజ, మాజీ మేయర్ మదమంచి స్వరూప హాజరయ్యారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకు న్నాయి. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డేమని అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు గోల్డ్ బాషా, చింతా భాస్కర్, రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తు

**బెల్లాల చెరువులో కోటి మొక్కల పెంపకం కార్యక్రమం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం విధిగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటితో సంరక్షించేందుకు దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉందని ఇన్చార్జి పీడీ శ్రీలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని బెల్లాల చెరువు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు కోటి మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా సరిహద్దు మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శివానంద నాయక్ కుమార్, ఎంపీడీవో కమల భాయ్, ఏపీఓ నాగిరెడ్డి, శ్రీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహులు ఆధ్వర్యంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్, హస్త కళలు డైరెక్టర్ పులేరు సోమశేఖర్,మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి,సహకార సంఘం చైర్ పర్సన్ బెల్లాల చెరువు చంద్ర, మనోహర్, మనోహర్, మూర్తి, నిడిమామిడి, కురుబ మల్లికార్జున, చాకల రామచంద్ర, వేణు, జయరామ్, గంగంపల్లి సుబహాన్, ప్రతాప్ నాయుడు, రోహిత్ తో పాటు ఉపాధి హామీ పథకం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషి స్తున్న పంచాయతీ కార్మికుల సేవ లను గుర్తించిన గ్రామ సర్పంచ్ చల్లా కరుణాకర్ నాయుడు, వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. గ్రామం లో పారిశుద్ధ్య పనులతోపాటు ఇతర సేవలందిస్తున్న కార్మికులకు అండగా నిలవాలని ఆయన సంకల్పించారు.సర్పంచ్ చల్లా కరుణాకర్ మాట్లాడుతూ, "గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల కృషి వెలకట్టలేనిది. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా వారు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ చిన్న సాయం చేశాను. భవిష్యత్తులోనూ కార్మికుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## గొట్లూరు సొసైటీ పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ

**- పలువురు కూటమి నాయకులు అభినందనల వెల్లువ**
**- సొసైటీని అభివృద్ధి పతం వైపు నడిపిస్తా**
**- నూతన అధ్యక్షులు మేకల రామాంజనేయులు**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం గొట్లూరు సొసైటీని అభివృద్ధి పతం వైపు నడిపిస్తా రైతాంగానికి అండగా నిలుస్తానని సొసైటీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొట్లూరు సొసైటీకి పాల కవర్గాన్ని నియమించింది. సొసైటీ అధ్యక్షులుగా ధర్మవరం మండలం చిన్నూరు బత్తలపల్లికి చెందిన మేకల రామాంజనేయులు నియమించగా డైరెక్టర్లుగా పోతుకుంటకు చెందిన తోటకురుబ రవి, గొట్లూరు కు చెందిన వెంకటేశులను నియమించిన సంగతి తెలిసిందే. స్థానిక టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో పదవులను దక్కించుకున్నారు. నూతన కమిటీ గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు నూతన కమిటీని ఘనంగా సత్కరించింది. ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, గొట్లూరు శ్రీనివాసులు, పోతుకుంట లక్ష్మన్న, రాళ్లపల్లి షరీఫ్, ఫణికుమార్, నాగూర్ హుస్సేన్, చిగిచెర్ల రాఘవరెడ్డి, చిగిచెర్ల పార్థరెడ్డి, ఆనంద్, వరదరాజులు, శ్రీనివాసరాజు, కత్తుల బాబ్జి, చిన్నూరు భాస్కర్ చౌదరి, రమేష్ నాయుడు, వెంకటలక్ష్మి, కిరోసిన్ పోతులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓను సన్మానించిన తెదేపా నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం ఎంపిడిఓగా ఇటీవల భాధ్యతలు స్వీకరించిన కమలా బాయిని పాలసముద్రం తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మా నించారు. పెనుకొండ లో డిప్యూటీ యంపిడిఓ విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది గోరంట్ల బదిలీ కావడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన కమలాబాయిని తెదేపా నాయకులు కలిసి ఆమెను శాలువతో సన్మానం చేశారు. పాలసముద్రం సహకార బ్యాంకు అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, మనోహర్, జయచంద్ర రెడ్డి, మూర్తి, గంగాధర్, వడిగేపల్లి సర్పంచ్ మూర్తి, ఇర్షాద్, వెంకటరమణ, పరమేష్ నాయక్, సుధాకర్, మల్లి, ఆంజనేయులు (ఫీల్డ్ అసిస్టెంట్), కాటేపల్లి అంజి, వెంకటేష్, అక్లా నాయక్ పాల్గొన్నారు.

## తాడిమర్రిలో 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమం

**సఫాయి మిత్రులకు సన్మానం, ఆరోగ్య పరీక్షలు**



**తాడిమర్రి:, మేజర్ న్యూస్ :** స్వచ్ఛత హి సేవ' కార్యక్రమం లో భాగంగా తాడిమర్రి మండల కేంద్రంలో శ్రమదానం స్వచ్ఛత శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు (సఫాయి మిత్రులకు) సన్మానం చేసి, వారి సేవలను అభిన దించారు. ఈ కార్యక్రమం లో భాగంగా సఫాయి మిత్రులు అందరితో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి ర్యాలీగా వెళ్లారు. అక్కడ మెడికల్ ఆఫీసర్ హరిత సహకా రంతో వారికి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ హరిత , ఎంపిడిఓ వెంకట రంగ రావులు పారిశుద్ధ్య కార్మికులకు పలు ఆరోగ్య సూచనలను, పారిశుద్ధ్య పనులు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ అనిల్ కుమార్ , పంచాయతీ సెక్రటరీలు రిజ్వాన బేగం , పరమేష్, , సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన పంచాయతీగా తీర్చిదిద్దాలి

## - జిల్లా అధికారి ఎస్సీ మురళి మోహన్

అమడగూరు, మేజర్ న్యూస్: అమడుగూరు మేజర్ పంచాయతీని ఆదర్శ వంతమైన ఆరోగ్య తీర్చిదిద్దాలని జిల్లా అధికారి మురళీ మోహన్ సచివాలయ ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీని పుట్ట పర్తి శాసన సభ్యు రాలు పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు ఆనందక రమైన ఆహ్లాదకరమైన గ్రామాలుగా మెరుగు పరచాలని, జిల్లా కలెక్టర్ సమావేశంలో మండల డిజిటల్ సేవలు, అభివృద్ధిలో ముందు ఉండాలని, ఉమ్మడి వనరులను కాపాడుకోవాలి అని జిల్లా అధికారి ఎస్ ఈ మురళి మోహన్ పేర్కొనడం జరిగింది. మండల వ్యాప్తంగా గ్రామంలో ఉన్న గ్రామ వసతుల గురుంచి తెలుసుకొని పంచా యతీ సెక్రటరిల ద్వా రా తెలుసుకొని గ్రామా నికి కావాల్సిన ప్రణాళి కలు తయారు చేయాలని,



సీసీ రోడ్ల ఏర్పాటు, డ్రైనేజీల నిర్మాణం, పరిశ్రమల స్థాపన పై గ్రామ సెక్రటరీ ద్వారా గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా గ్రామాల్లో సమస్యలు తెలుసు కొని ముందుకు నడవాలని యస్ఈ మురళీమోహన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కార్యదర్శులతో పాటు పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



లేపాక్షి మేజర్ న్యూస్ : లేపాక్షి లోని ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ నందు గురువారం మధ్యాహ్నం దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా బిజెపి నాయకులు నిర్వహించారు, ఈ సందర్భం గా బిజెపి మండల అధ్యక్షుడు నరసింహ మూర్తి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది, అదేవిధంగా సన్మార్గంలో నడవాలని సమాజానికి సేవ కూడా చేయాలని ప్రతిజ్ఞ చేశారు , ఇలాంటి మహాను భావులు రాబోయే యువత గుర్తుపెట్టుకోవాలన్నారు ఆయన చేసిన సేవలను గుర్తుచేసు కొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు ఆదిమూర్తి , జిల్లా నాయకుడు హరీష్ గుప్తా, మండల ఉపాధ్యక్షుడు శేఖర్, నాయకుడు గంగాధర్ యువనాయకుడు అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవలో ఎక్సైజ్ పోలీసులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: స్వచ్ఛతాహి సేవ లో భాగంగా ఏక్ ఎక్సేంజ్ అధికారులు జాయ్ పార్క్ నందు గురువారం ఏక్ దిన్ – ఏక్ ఘంట – ఏక్ సాథ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సేంజ్ సీఐ గడ్డం నాయుడు తన సిబ్బంది, మున్సిపల్ అధికారులు, కార్మికులతో కలిసి పార్క్ నందు పరిసరాలు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇంటి పరిసరాలతో పాటు ఊరి పరిశుభ్రత ఉంచుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,ఎక్సేంజ్ పోలీస్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌను పల్లి లో గురు వారం ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి డీలర్ల సంఘం ఆధ్వ ర్యంలో ప్రభుత్వం ఇటీవల నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ బియ్యం కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, డీలర్ల సంఘం నాయకుడు రాజారెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, తెలుగుదేశం నాయ కులు, రాజగోపాల్, నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

## ఆర్డిటి సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధరించాలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఆర్డిటి సమస్యలకు సంబంధించిన ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధించాలని అలిపిరి మార్గం నుండి కాలి నడకన శ్రీవారికి చెంతకు గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమైక్య రాష్ట్ర అధ్య క్షులు బి.రాంప్రసాద్ నాయక్ వెళ్లారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ నాయక్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేసేటువంటి ఆర్డిటి సంస్థకు రావలసిన విదేశీ విరాళాలు తొందరగా పునరుద్ధించి పేద ప్రజలకు సహాయం చేసే భాగ్యం కల్పించాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రార్థించినట్లు తెలిపారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

### – హాజరైన కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్



మడకశిర, మేజర్ న్యూస్: అగళి మండల బిజెపి మండల అధ్యక్షు రాలు విక్టోరియా రాణి స్వగ్రామమైన రామాపురంలోని తన స్వగృహం వద్ద గురువారం భారతీయ జనత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండిత్ దీన్ దయాల్ ఆయన నమ్మిన సిద్ధాంతాలు భారత దేశ రాజకీయాలనే మార్చివేశాయని, నవ భారత నిర్మాణానికి ఆయన నాంది పలికారన్నారు. .భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నారన్నారు.. నేటి సమాజంలో భారతీయ జనతా పార్టీ పరిపాలనలో మన దేశా భివృద్ధి చెందిన తీరును వారు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డరంగే గౌడ్,. అగలి మండల ప్రధాన కార్యదర్శి టైలర్ మంజునాథ్,. నరసింహామూర్తి., బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని అవతారంలో కొత్త బావి గంగమ్మ



నల్లమాడ, మేజర్ న్యూస్ : దసరా దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నల్లమాడలో కొత్త బావి గంగమ్మ అమ్మవారు నాల్గవ రోజు కాత్యాయని అవతారం లో గురువారం దర్శనమి చ్చారు. వివిధ గ్రామాల నుంచి అమ్మవారిని భక్తుల సందర్శించుకుని పూజలు నిర్వహించి అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. అనంతరం నీళ్ళ రామాంజనేయులు, కండక్టర్ మనోహర్ కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలలో పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అధికారులు నాయకులు



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన లేపాక్షిలో అధికారులు స్వచ్ఛతహి సేవా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట అధికారులు చెట్లు నాటడం జరిగింది, ఆ తర్వాత ర్యాలీగా వెళ్లి చెట్ల వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ పాల్గొన్నారు, అదేవిధంగా ఎంపీడీవో నరసింహమూర్తి కూడా పాల్గొని చెట్లు నాటడం జరిగింది చెట్ల వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు తెలియజేశారు. వీరితోపాటు స్థానిక సర్పంచ్ ఆదినారాయణ (కొండప్ప) పంచాయతీ కార్యదర్శి నాగరాజు, టిడిపి నాయకులు సూర్య ప్రకాష్, గ్రంథాలయ అధికారి, ఏపిఎం, మహిళా సంఘాల అధ్యక్షురాలు అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ



అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జౌకుల కొత్తపల్లి, చికీరేవులపల్లి, రెడ్డివారిపల్లి, గాజులపల్లి ల రేషన్ షాపులో డీలర్లు సచివాల యం సిబ్బంది ఆధ్వర్యంలో కార్డు దారులకు ప్రభుత్వం నూతనంగా మంజూ రు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామాల్లో ఉన్న రేషన్ తీసుకున్న ప్రజలకు స్మార్ట్ రేస్ కార్డు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నాదెండ్ల మనోహర్, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డులు సచివాలయం సిబ్బం ది ,మండల అధికా రులు రేషన్ డీలర్లు అందజేయడం జరుగు తుంది. ప్రతి కుటుంబం ప్రజలకు స్మార్ట్ కార్డులు మంజూరు చేయాలని మండల తాహసిల్దార్ రామ్నాథ్ రెడ్డి,సిఎస్డిటి మండల అధికారి రమాదేవి, డిప్యూటీ తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ సోమశేఖర్, జెకెపల్లి వెల్ఫేర్ సోమశేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ అపర్ణ, సచివాలయం ఏ కొత్తపల్లి డీలర్ గాజులపల్లి డీలర్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలో రాగే లింగన పల్లి పంచాయి తీలో గురువారం తహసిల్దార్ సుబ్బారావు రేషన్ కార్డు లబ్ధిదారుల కు స్మార్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు. రేషన్ సరఫరాలో అవినీ తి అక్రమాలను నియంత్రించేందుకు ప్రభుత్వం మీ ఇంటికే క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ షాప్ డీలర్లు తమ పరిధిలోని కార్డు దారులకు ఈ కార్డులను పంపిణీ చేస్తారని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్బారావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రావు,తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫార్మసిస్ట్ దినోత్సవం



తనకల్లు ,మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మ సిస్టులు, డాక్టర్లు, సిస్టర్స్, హాస్పిటల్ సిబ్బంది, శానిటైజర్ వర్కర్స్, 108 అంబులెన్స్ సిబ్బంది కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మోబినా మాట్లాడుతూ ఫార్మా సిస్టుల సేవలు వైద్యరంగంలో కీలకమని, వారు అందించే సేవలు రోగుల ప్రాణాలను కాపాడటంలో విశేష పాత్ర వహిస్తున్నారని తెలిపారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల కృషి మరవలేనిదని పేర్కొన్నారు.హాస్పిటల్ ప్రాంగణం సిబ్బంది ఆనందోత్సాహాలతో పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో హాస్పి టల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, డాక్టర్ మొబిన్ భాస్కరమ్మ, విశ్వ, భారతి, రాధ, వసంత, ముస్తఫా, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కాచి కుంటలో ఘనంగా స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధి లోని కాచికుంట గ్రామం నందు హేమావతి పిహెచ్సి డాక్టర్ భార్గవ్ అధ్యక్షతన ఘనం గా స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియా న్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం శిబిరాలు కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు జరుగు స్వస్త్ నారి శశక్త్ పరివార అభియాన్ కార్యక్రమం జయప్రదం చేయుటకు అందరి సహకారం అవసరమని తెలియజేశారు. అలానే స్థానికులకు బిపి మరియు రక్త పరీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఉమాపతి, సిహెచ్వో ఈశ్వరమ్మ, ఏఎన్ఎం పవిత్ర, అంగన్వాడి కార్యకర్తలు, లక్ష్మీదేవి, మల్లమ్మ, శంకరమ్మ, రాధమ్మ సాకమ్మ, అన్నపూర్ణమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ హిందూపూర్ నిర్మాణంలో

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలి - మొక్కలు నాటి సంరక్షించి.. పర్యావరణాన్ని కాపాడాలి
- పి యం సూర్యఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్
- హిందూపురంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను పక్కాగా నిర్వహించేందుకు కృషి - మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్

హిందూపురం, మేజర్ న్యూస్ : స్వచ్ఛ హిందూపూర్ నిర్మా ణంలో ప్రతి రోజు ప్రతి ఒక్కరూ ఒక గంట శ్రమించి భాగస్వా ములు కావాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ప్రజలకు పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్, మున్సిపల్ పార్క్ వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యం లో జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్య క్రమంలో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" నినాదంతో చేపట్టిన శ్రమదాన కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లతో కలిసి కలెక్టర్ శ్యాం ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ చైర్మన్, కమిషనర్, అధికారులు, స్వ చ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్, స్థానిక మహి ళలు తదితరులతో మున్సిపల్ పార్కులో మరియు అక్కడి చుట్టు పక్కల పరిస రాలలో చెత్తను తొలగించడం, పిచ్చి మొక్కల తొలగింపు, పరిసరాలను పరిశు భ్రం చేయడం తదిత రాలలో కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు.మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కొంటూ.. మొక్కలు నాటి, పెంచి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటూ ఆరోగ్యకరమైన సమా జ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. అనంతరం స్థానికుల ఇళ్ల వద్దకు వెళ్లి వేర్వేరుగా తడి, పొడి చెత్తలను అందజేయడం, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. అనం తరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛతాహి సేవ కార్య క్రమంలో భాగంగా "ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" నినాదంతో శ్రమదాన కార్యక్రమ లో పాల్గొనాలని దేశ ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నేడు పట్టణంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని




నిర్వహించు కుంటున్నామన్నారు. మన అందరూ కూడా అంటే కేవలం అధికారులు మాత్రమే కాకుండా, పట్టణంలో ని ఉన్న ప్రతి పౌరుడు, ప్రతి మహిళ ఈ కార్యక్రమంలో భాగస్వా మ్యులు కావాలని, మీ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను శుభ్రం ఉంచుకొని బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. మీ అందరి యొక్క శ్రమను కూడా జోడిస్తే మన చుట్టూ ఉన్నటువంటి పర్యావరణాన్ని గాని, పరిసరాలు గాని బాగు చేసుకోవడం అవకాశం ఉంటుంది. హిందూపురం పట్టణంలో తెలుగు యువత, ఇక్కడ ఉన్న వాకర్స్ క్లబ్, ఇక్కడి స్వచ్ఛంద సంస్థలు అందరూ కూడా ఇప్పటికే స్వచ్ఛ హిందూ పురం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిసి చాలా సంతోషం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కూడా ఒక మోడల్ నియోజకవర్గంగా రూపొందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్ డి ఈ. రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గురువారం"ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాత్" లో ఒకరోజు అందరూ కలిసికట్టుగా ఒక గంట పాటు శ్రమదానం కార్యక్రమం చేపట్టడం



జరిగిందన్నారు. స్వచ్ఛతాహి వారోత్సవాల్లో మొదటి రోజు నుంచి కూడా ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు వాకర్ అసోసియేషన్, మహిళలను భాగస్వాములుగా చేసుకుంటూ పెద్ద ఎత్తున పట్టణంలో అన్ని వార్డులు కూడా పరిశుభ్రత కార్యక్రమా లు అమలు చేస్తు న్నాం. స్వచ్ఛత కార్యక్రమా లలో పాల్గొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిశుభ్రతలో బాగా కృషిచేసిన 8 మంది మున్సిపల్ శానిటేషన్ వర్కర్లను స్థానికుల సమక్షంలో దృశ్యాలు వలు, మెమెంటోల తో కలెక్టరు, మున్సిపల్ చైర్మన్ సత్కరించారు.అలాగే హిందూపూర్ పట్టణంలో సప్తమ్మ వీధి సుగూరులో పీఎం సూర్య ఘర్ సబ్సిడీ పథకం ద్వారా లబ్ధిదారు జి. నర్మద ఇంటిపై 3.24 కిలో వాట్లతో ఏర్పాటు చేసుకున్న రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ను కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ప్రారంభించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని.. ప్రతి ఒక్కరూ సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, కౌన్సిలర్ నాగేంద్రమ్మ, టిడిపి పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు, డైమండ్ బాబా యుగంధర్ టిఎంసి గంగులయ్య, మిత్ర ఓబులేష్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

సూర్య
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజనల్ మేనేజర్, 6301107116
నేటి దినపత్రిక సూర్య, స్థానిక కార్యాలయం, ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వద్ద, అనంతపురము

## వెలుగులవైపు పరుగులు పెడుతున్న కళ్యాణదుర్గం

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** అమిలినేని అభివృద్ధికి మార్క్ కళ్యాణదుర్గంలో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వెలుగులు. అభివృద్ధి జరగ డం లేదంటూ అవాకులు, చివాకులు పేలే నాయకులు రాత్రిపూట కళ్యాణదుర్గం పట్టణంలో తిరిగితే వెలుగులు కన్పిస్తాయి...వారం తరువాత నిశ్శబ్ద రాత్రిలో కళ్ళకు గంతలు కట్టుకు వచ్చిన ఆ వెలుగులు కనపడతాయి.. కళ్యాణదుర్గం పట్టణంలో 10 నుంచి 15 ప్రధాన కూడళ్ళలో ఇలాంటి హైమస్ లైట్ల వెలు గులు రాబోతున్నాయి.. అక్కమ్మ ఆలయం నుంచి టీ సర్కిల్, గాంధీ కూడలి నుంచి కనకదాస సర్కిల్ వరకు ఈ వెలుగులు రాబోతున్నాయి.. ఇప్పటికే అనంతపురం రోడ్డు, బళ్ళారి రోడ్డులో వేసిన హైమస్ లైట్లు కూడా పునరుద్ధరించనున్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని గంగాదేవి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ గంగా భవాని దేవస్థానం ఏకగ్రీవంగా నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన పాలకమండలి లో చైర్మన్ గా గంగాదేవిపల్లి గ్రామవాసి వి. రామసుబ్బారెడ్డి మరియు కమిటీ మెంబర్లు గంగిరెడ్డి, ఆదినారాయణ, కవిత, మధూరు అనురాధ, దూదేకుల కుల్లాయమ్మ, సాలమ్మ, లతో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం. వన్నూరు స్వామి ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి అన్నారు. అనంతరం నూతన పాలకమండలి సభ్యులు జేసీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాదేవిపల్లి జయరాం రెడ్డి,అర్చకులు దస్తగిరి, ఆలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సూర్య వార్త కథనానికి స్పందన

# గంగలకుంట గ్రామంలో వెలిగిన విద్యుత్ దీపాలు

**రాప్తాడు మేజర్ న్యూస్** : సూర్య వార్త కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు గంగలకుంట గ్రామంలో వెలిగిన విద్యుత్ దీపాలు ఆనందం వ్యక్తం చేసిన గంగలకుంట గ్రామ ప్రజలు , గత రెండు రోజుల క్రితం గంగలకుంట గ్రామంలో వెలగని వీధిలైట్లు నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు అనే శీర్షికను సూర్య పత్రికలో ప్రచురితమైంది ఈ కథనానికి మండల అధికారులు ,పం చాయతీ అధికారులు స్పందించి బుధవారం, గురువారం రెండు రోజు లు పంచాయతీ సిబ్బంది గ్రామంలో వీధిలైట్లకు మరమ్మతులు చేశా రు అదేవిధంగా నూతన విద్యుత్ దీపాలు అమర్చారు . ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు .


సూర్య
22 Sep 2025 - Page 11
గంగలకుంట గ్రామంలో
వెలగని వీధిలైట్లు
నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు



# రహదారుల నిర్మాణానికి రూ.90కోట్లు ఇవ్వండి

**లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి**
**5సబ్ స్టేషన్లు మంజూరు చేయండి**
**మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి,**
**గొట్టిపాటికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**
**సర్దార్ గౌతులచ్చన్న వారసుడు**
**శ్యాంసుందర్ శివాజీని కలిసిన ఎమ్మెల్యే సునీత**
**పసుపు రంగు చీరలో అసెంబ్లీకి హాజరు**






**రామగిరి మేజర్ న్యూస్** రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం పలువురు మంత్రులను ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆమె మంత్రులు, పలువురు ప్రముఖుల్ని కలుస్తూ బిజీ బిజీగా గడిపారు. దేవీ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారి రోజు వారీ అలంకరణలో భాగంగా అసెంబ్లీకి పసుపు రంగు చీర ధరించి హాజరయ్యారు. రోజుకో రంగు దుస్తుల్లో అసెంబ్లీకి వెళ్లాలనే నిర్ణయం మేరకు గురువారం రోజు అమ్మవారికి శ్రీ కాత్యాయనీ దేవి అలంకారం ఉన్న నేపథ్యంలో మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీకి వెళ్లారు. టి.డి.జనార్దన్ రచించిన ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం-సజీవ చరిత్ర పుస్తకాన్ని ఎమ్మెల్యే సునీతకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1984సంవత్సరం ఆగష్టు నెలలో ఏర్పడిన 32రోజుల సంక్షోభం పై ఈ పుస్తకాన్ని రచించారు. మరోవైపు స్వతంత్ర సమరయోధుడు, సర్దార్ గౌతులచ్చన్న వారసుడు, శ్రీకాకుళం జిల్లా, సోంపేట, పలాస నియోజకవర్గాల నుంచి 6సార్లు శాసనసభ్యులుగా ఎన్నికైన ప్రజా నాయకుడు, గౌతు శ్యాంసుందర్ శివాజీని ఎమ్మెల్యే సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలోని అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో శ్యాంసుందర్ శివాజీని కలవగా.. ఆయన ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. పలు అంశాల గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. అనంతరం రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల మీద మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారు. నాలుగు ప్రధాన రహదారుల నిర్మాణానికి 90 కోట్ల నిధులను కేటాయించాలని ఆర్.అండ్.బి శాఖ మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డిని కోరారు. ప్రజలు తమ వ్యవసాయ వస్తువులను సమీప మార్కెట్ యార్డులకు రవాణా చేసేటప్పుడు, అలాగే ఈ మార్గంలో వెళ్లే ప్రయాణీకులు 4ప్రధాన రహదారుల్లో తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని వివరించారు. అనంతపురం బైపాస్ నుంచి కనగానపల్లి రోడ్డు, కనగానపల్లి నుంచి చిగురుచెట్టు రోడ్డు, ధర్మవరం నుంచి కళ్యాణదుర్గం వెళ్లే మార్గంలో ఉన్న రోడ్డు, ఈనాడు కార్యాలయం నుంచి చిగిచెర్ల రోడ్లకు 90కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని కలిసి 5సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో న్యామద్దల, మద్దలచెరువు, దాదులూరు, సోమల దొడ్డి, ఆలమూరు గ్రామాలలో లో వోల్టేజి సమస్య తీవ్రంగా ఉందన్నారు. దీని వలన పంటలు పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు. తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు కూడా అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. గతంలో నియోజకవర్గానికి 9 కొత్త సబ్‌స్టేషన్ల మంజూరు చేయాలని కోరామని.. వాటిలో ఈ 5 సబ్‌స్టేషన్లు ఇప్పుడు అత్యవసరంగా మారాయన్నారు. మంత్రి సునీత విజ్ఞప్తులపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి.. సాధ్యాసాధ్యాలు పరిశీలించి.. వెంటనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## స్మార్ట్ కార్డులతో అనేక ప్రయోజనాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్** :గోరంట్ల మండల కేంద్రంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి మరియు కూటమి నాయకులు, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డ్స్ రీప్లేస్మెంట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రేషన్ స్మార్ట్ కార్డ్స్ ప్రజలకు ఇవ్వడం వలన అనేక ప్రయోజనాలు, పారదర్శకత పెరుగుతాయన్నారు. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ నుండైన రేషన్ షాప్ లో రేషన్ సరుకులు పొందవచ్చు అని, అవినీతికి తావులేకుండా, డిజిటల్ ట్రాకింగ్ ఉంటుందని అలాగే క్యూ ఆర్ కోడ్ ద్వారా లబ్ధిదారుల వివరాలు సులువుగా లబిస్తాయని, అలాగే సచివాలయాల ద్వారా రేషన్ కార్డు లో మార్పులు, చేర్పులు, దిద్దుబాట్లు చేసుకోవచ్చు అని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, హస్తకళ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఉత్తమ్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, వార్డ్ మెంబెర్ దేవాంగం నాగరాజు, మల్లికార్జున, చింతా బాస్కర్ రెడ్డి, కాయల ఓబుళప్ప, స్టోర్ డీలర్లు త్యాగ రాజు, రమేష్, మాయకుంట్ల నవీన్, నరసింహులు, టైలర్ లక్ష్మి నరసింహ, వాల్మీకి సోమశేఖర్, గుంటిపల్లి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ కార్యదర్శిగా

## కే. రామకృష్ణ ఎన్నికపై జిల్లా సమితి హర్షం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** చండీఘర్ లో జరిగిన సిపిఐ జాతీయ 25వ మహాసభలలో జాతీయ కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కే. రామకృష్ణ ఎన్నికపై సిపిఐ అనంతపురం జిల్లా సమితి గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ విప్లవ అభినందనలు తెలియజేసింది. విద్యార్థి దశ నుంచి కే రామకృష్ణ సిపిఐ లో పని చేస్తూ విద్య రంగా, ప్రజా సమస్యలు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు నాయకత్వం వహించారని కొనియాడారు. అనంతపురం శాసన సభ్యులుగా కే రామకృష్ణ పనిచేసిన సమయంలోనే వేలమంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా సమితి పేర్కొంది.

## నిరుద్యోగుల కళ్లలో ఆనందం చూస్తున్నాం

**మెగా డీఎస్సీ నియామక పత్రాలు పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**
**రాప్తాడు నియోజకవర్గం నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేత**
**ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ను ఎప్పటికీ మరువలేమన్న సునీత**




**రామగిరి మేజర్ న్యూస్** ఎన్నో ఏళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కళ్లలో అసలైన ఆనందం ఇప్పుడే చూస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నూతనంగా డీఎస్సీలో అర్హత సాధించిన వారికి అమరావతిలో జరిగిన సభలో నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని నూతన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న నూతన ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. డీఎస్సీ నోటిఫికేషన్ కోసం వేల మంది నిరుద్యోగులు గత కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్నారన్నారు. ఒకేసారి సుమారు 16వేల మందికి నియామక పత్రాలు అందజేయడం.. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యయంగా మిగిలిపోతుందని అన్నారు. రానున్న రోజుల్లో ఏపీలో నిరుద్యోగ సమస్య తీర్చేందుకు ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరికి

## నవధాన్యాలతో మాతృరూప అలంకారం



తాడిమర్రి, మేజర్ న్యూస్ : తాడిమర్రి గ్రామంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గురువారం ప్రత్యేకంగా నిర్వహించిన పూజ కార్యక్రమాలు భక్తజన సంద్రాన్ని ఆకర్షించాయి. ఇందులో ప్రత్యేక ఆకర్షణగా, అమ్మవారికి నవధాన్యాలతో అలంకారం (అన్నప్రదాన అలంకారం) వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహకులు ముంటి మడుగు ప్రసాద్ మాట్లాడుతూ, “నవధాన్యాలు సంపద, సస్యశ్యామలతకు సంకేతం. ఈ అలంకారం ద్వారా ప్రజలెందరికీ ఆరోగ్యం, శాంతి, ధాన్యసమృద్ధి కలగాలని అమ్మవారిని ప్రార్థించాం” అని తెలిపారు. పూజా కార్యక్రమాల్లో మాజీ అధ్యక్షులు ముంటి మడుగు శివ రామయ్య , ఆర్య వైశ్యులు , పాల్గొన్నారు. హారతి సమయంలో “శ్రీ వాసవి మాతా కీ జయ!” అంటూ గలగల ధ్వనులు ఆలయాన్ని మార్మోగించాయి. అన్నదానం నిర్వహించారు .

# పిన్నదరిలో ఉచిత

# మెగా వైద్య శిబిరం

**-ఒకే రోజు అనేక ప్రత్యేక వైద్య సేవలు**

**- ప్రజాసేవే నిజమైన రాజకీయ సేవ**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** మండలం పిన్నదరి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, బెంగళూరు వైట్ ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో, స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముందుగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రజలకు లభించే ఆరోగ్య సేవలను పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుంది. అందుకే మన మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి వైద్య సేవలను అందించాలనే సంకల్పంతో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యం బలమైన కుటుంబానికి పునాది. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా సాధారణ ప్రజలు ఆర్థిక భారం లేకుండా నిపుణుల చికిత్స పొందుతున్నారు. ఇదే నిజమైన ప్రజాసేవ అని పేర్కొన్నారు. అదే సందర్భంలో ఆయన మరో ముఖ్య విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ఎవరికి మినహాయింపు లేకుండా అందాలని మేము కృషి చేస్తున్నాం. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డు చేరాలి. గ్రామ స్థాయిలో ఈ కార్డులను అందజేస్తూ ప్రజల సౌలభ్యాన్ని పెంచడం మా బాధ్యత అని తెలిపారు. కార్యక్రమం అనతరం గ్రామస్థులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి, ప్రజలతో కలిసి సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్య శిబిరంలో క్యాన్సర్, గుండె, రక్తపోటు, మధుమేహం, కీళ్ళు, ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో, న్యూరో సర్జరీ, ఇ.ఎన్.టి. వంటి విభాగాలలో ప్రముఖ నిపుణ వైద్యులు సేవలందించారు. అలాగే ఈసిజి ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, బి.పి., ఆర్.బి.ఎస్. పరీక్షలు ఉచితంగా నిర్వహించబడ్డాయి. చికిత్స అవసరమయ్యే వారికి డా.ఎన్.టి.ఆర్. వైద్యసేవ %ఢ% ఆయుష్మాన్ భారత్ పథకాల ద్వారా ఉచిత శస్త్రచికిత్స సౌకర్యం కల్పించబడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కూచి రాము ,సర్పంచ్ సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ బిల్లే చంద్ర మోహన్ ,సదా కిరణ, కేశవ నారాయణ, జగదీశ్వర్ నాయుడు బిజెపి మండల అధ్యక్షుడు దేవర రామ్మోహన్, ప్రధాన కార్యదర్శులు ఆనందు, భాస్కర్ నాయుడు, వైస్ ఎంపీపీ కృష్ణమ నాయుడు, రమణ, ఏటు కు రి నాయుడు, నాగార్జున ,అర్వేటి గంగాధర ,దాసరి రామాంజనేయులు చంద్రబాబు నాయుడు ,రాజశేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాలాత్రిపుర సుందరిగా పార్వతిదేవి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:**దసరా ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం పట్టణంలోని హటకేశ్వర స్వామి దేవాలయంలో వెలిసిన పార్వతీ దేవి బాలాత్రిపుర సుందరిగాను, కోటలో వెలిసిన కన్యకాపరమేశ్వరి అన్నపూర్ణేశ్వరీగాను. నేసేపేటలో వెలిసిన చౌడేశ్వరీ దేవి సంతానలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు ఉదయం 5 గంటలనుండి అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పుష్పాలంకరణ గావించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. నవరాత్రుల సందర్భంగా భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.







## నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి - పిడిఎస్యు మల్లెల ప్రసాద్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వము విద్యార్థులకు దసరా సెలవులు ప్రకటించిన ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల తారతమ్యం సృష్టించడం వివక్షతకు ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులను ఉల్లంఘించి పాఠశాలలను నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలు, విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ దసరా సెలవులు ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలలు, కళాశాలలు నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసి సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. అయితే, కణేకల్, రాయదుర్గం, కేంద్రంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ ఉత్తర్వులను లెక్క చేయకుండా విద్యార్థులను బలవంతంగా పాఠశాలలకు రప్పిస్తూ తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. మండల విద్యాశాఖాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెలవులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు తరగతులు నిర్వహించడంపై ఇటు విద్యార్థులు, అటు తల్లిదండ్రుల మధ్య తారతమ్య భేదాలు సృష్టించబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదవని వారిగా, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు



బాగా కష్టపడి చదివేవారిగా బేధాభిప్రాయాలు వెల్లివెత్తుతాయని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులు, ప్రైవేట్ విద్యార్థుల మధ్య వెలకట్టలేని తారతమ్యం సృష్టించబడుతోందన్నారు. ఇది రాను రాను విద్యార్థుల మధ్య వివక్షతకు దారితీసే అవకాశం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ తంతు కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల మధ్య తారతమ్యం సృష్టించకుండా ఏ పాఠశాలలో చదువుతున్నప్పటికీ విద్యార్థులందరికీ ఒకే విధమైన విధి విధానాలు, అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు సమానంగా అమలయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం కార్యదర్శి బాబా పకృద్దీన్, నాయకులు శ్రీకాంత్, గంగిరెడ్డి, సురేష్, చిన్న, రంజిత్, అనిల్, ఆర్ సురేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ రెన్యువల్ కోసం కేంద్ర ప్రభుత్వానికి వినతి

### సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో గత దాదాపుగా 50 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాలకు సహాయం చేసిన ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ రెన్యువల్ చేయాలని మండల పరిధిలోని సంతే కొండాపురం సర్పంచ్ మల్లెల వనిత గ్రామ ప్రజల తరపున కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయరాజు, మల్లికార్జున, కృష్ణమూర్తి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందితో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న వైద్యాధికారి రాజేష్ కుమార్



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది అందరికీ గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ నెలకు సంబంధించిన తల్లి బిడ్డల సేవలు గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య స్థితిగతుల గురించి ఏఎన్ఎం లను, ఎంఎల్ హెచ్ పీ లను అడిగి తెలుసుకుని వారి రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా బొమ్మగానపల్లి పిల్లలపల్లి సంతే కొండాపురం బాల వెంకటాపురం పంచాయతీలలో మిగిలి ఉన్న స్వస్థ్ నారీ ససక్త్ అభియాన్ క్యాంపులను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రాణి ఎస్తేర్, సూపర్వైజర్ రామ లక్ష్మి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నదే... ప్రభుత్వ లక్ష్యం

### నెరమెట్లలో స్వస్థనారి - స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని, మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నెరమెట్ల ఉపకేంద్రంలో గురువారం డాక్టర్ పావని ఆధ్వర్యంలో స్వస్థనారి – స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ పావని మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పైనే కుటుంబం, సమాజం ఆధారపడి ఉంటుందని గుర్తు చేశారు. స్థానిక తెదేపా నాయకులు తిప్పారెడ్డి, గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళలు, గర్భిణులు, కిశోరి బాలికలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ ఎండి షఫీ మహిళలకు అందుతున్న వైద్య సేవలను గురించి వివరించారు. క్యాన్సర్ బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 120మంది మహిళలు వైద్య సేవలు పొందినట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది పోస్టర్లు, బ్యానర్లు ప్రదర్శించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, ఎం ఎల్ హెచ్ పి లు భవాని, హిమబిందు, రూప, భారతి, నాగ సురేఖ, హెబ్సిబా, ఏఎన్ఎం లు సలీమా భాను, భాగ్యలక్ష్మి, ఇందిరమ్మ, భవ్య, స్థానిక తెదేపా నాయకులు బోయ శివ, భీమప్ప, గురు స్వామి, జగన్నాథ్, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేపులపర్తి 56మందితో గ్రామ వైసిపి నూతన గ్రామ కమిటీ కార్యవర్గం ఎంపిక

### మాజీ సీఎం, మాజీ, తలారి గంగయ్య ఎంపీ, ఆశీస్సులతో నూతన కమిటీ ఏర్పాటు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామ పంచాయతీ వేపుల పర్తి గ్రామ వైసిపి నూతన కమిటీ కార్యవర్గాన్ని స్థానిక సర్పంచ్, వైసిపి జిల్లా పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి పి.మంజునాథ్ ఎంపీటీసీ ఎస్ బుసప్ప అధ్యక్షతన నిర్వహించిన వైసిపి గ్రామస్థాయి విస్తృతస్థాయి సమావేశం తాలూకా కార్మిక విభాగం అధ్యక్షులు తలారి సంజీవయ్య, మండల వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు వైయస్సార్ శరణప్ప, మండల పంచాయతీ విభాగం కార్యదర్శి యు మహాలింగ, పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి బలోపేతం లో భాగంగా గురువారం నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ప్రతి ఒక్కరూ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడం కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని కళ్యాణదుర్గంలో రంగయ్య ని గెలిపించుకొని కళ్యాణ దుర్గంలో వైసీపీ జెండా ఎదురుగా చేయాలని జగనన్న 2.0 కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని తెలియజేస్తూ నూతన కమిటీ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తగ్గుపర్తిలో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" మరియు 8వ రాష్ట్ర పోషణ మాస కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకట నాయుడు నాయకులు జయప్ప పాల్గొనగా డాక్టర్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ మహిళ ఆరోగ్యం కోసం మరియు ఆరోగ్యం మెరుగు పరిచి వైద్య సేవలు అందించడం కోసం, సమాజంలోని క్యాన్సర్ ను నివారించడానికి, మహిళా ఆరోగ్యం, పోషణ ,పరిశుభ్రత క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అని డాక్టర్ తెలియజేశారు. పోషణ మాస కార్యక్రమంలో భాగంగా పోషకాహార స్టాలును అంగన్వాడి కార్యకర్తలు ప్రదర్శించడం జరిగింది. తగ్గుపర్తి గ్రామంలో 140మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పద్మావతి, సరోజమ్మ, ఏఎన్ఎం లు అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై నియంత్రణ కార్యక్రమం...



**కూడేరు మేజర్ న్యూస్:** మండలంలోని కమ్మూరు గ్రామంలో సీఎఫ్ఐఎల్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో కమ్మూరు గ్రామంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో లింక్ వర్కర్ రాజేశ్వరి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా సమాజములో కలసి జీవించాలని,సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల అలవాటు పడకుండా ఉండాలని అన్నారు అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి హెచ్.ఐ.వి ఎయిడ్స్ యాక్ట్,ఏఆర్టి మందులు, ఏపీశాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. అలానే హెచ్.ఐ.వి ఎయిడ్స్ కరపత్రాలు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్డిటి, శారద పాఠశాల సభ్యులచే శుద్ధ జల యంత్రం ప్రారంభం

### స్వచ్ఛమైన నీరు అందించడం మా ధ్యేయం




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో శ్రీ రామేశ్వర దేవాలయం పక్కన (ఊరి మారెమ్మ ఆలయం ఎదురుగా) ఆర్ డి టి సంస్థ సహకారంతో, గతంలో ఉన్నశారద పాఠశాల సభ్యులు దాతృత్వంతో పది లక్షల రూపాయలతో బెలుగుప్ప గ్రామంలో నీటి శుద్ధి జల యంత్రం గురువారం పురోహితులు చిరంజీవి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఆర్ డి, సుబ్బారావు ఏటీఎల్ సురేంద్ర సీ.వో. చన్న రాయుడు, ఎంఈఓ మల్లారెడ్డి, రిటైర్డ్ టీచర్లు ఈశ్వరప్ప, నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొనగా, శారద పాఠశాల సభ్యులు రిటైర్డ్ టీచర్లు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మురళీకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, దొన తిమ్మరాయుడు, ఆర్. నాగభూషణ, బీసీ చంద్రశేఖర్, డాక్టర్ నరసింహులు, బట్టి తిప్పయ్య, ఆధ్వర్యంలో వీరు దాతృత్వంతో నీటి శుద్ధ జల యంత్రానికి రూ.5.50లక్షలు, ఆర్డిటి సంస్థ 4.50లక్షలు రూపాయలతో సహకారంతో మొత్తం పది లక్షలు, అలాగే స్థలదాత పాటిల్ కొండారెడ్డి స్థలం ఇవ్వడంతో నీటి శుద్ధ జల యంత్రం నిర్మించి గురువారం ప్రారంభించడం జరిగింది. అనంతరం దాతలు మాట్లాడుతూ , మైన్టెనెన్స్ ఖర్చులకు గాను ఒక బిందెకు రూ.5లు మాత్రమే వసూలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, ధనంజయ రెడ్డి, మోహన్, మృత్యుంజయ పాల్గొన్నారు.

## బూదిగుమ్మలో గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న బుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి అమ్మవారికి తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవిత మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి శ్రీ గాయత్రి దేవి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు జరిపి, భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గురువారం పూజా కార్యక్రమాలు చేయించిన వారు కాసేప గోత్రం లోకేష్ భార్య వైదేహి కుటుంబం సభ్యులు (రామ సాగరం గ్రామం).



# కాత్యాయిని నమో నమః

## అనంతేశ్వర స్వామి దేవాలయంలో కామాక్షి దేవిగా

## అన్నపూర్ణాదేవిగా నసనకోట ముత్యాలమ్మ






అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతపురం హెచ్.ఎల్.సి కెనాల్ వద్దనున్న శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు కాత్యాయని దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు. శారద నగర్ లోని అనంతేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారు భక్తులకు కామాక్షి దేవిగా దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారికి అమ్మవారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకం పుష్పార్చన కుంకుమార్చన, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ గావించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు. హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న నసనకోట ముత్యాలమ్మ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహా మంగళహారతి అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శేఖర్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.



























## జిల్లాకు చేరిన యూరియా, ఎరువులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్ పిఐసీ కంపెనీకి చెందిన 756.315 మెట్రిక్ టన్నుల యూరియా, 20:20:0:13 ఎరువు 586 మెట్రిక్ టన్నులు, 10:26:26 పెరుగు 113.6మెట్రిక్ టన్నులు గురువారం జిల్లాకు చేరిందని వ్యవసాయ శాఖ అనంతపురం ఎడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలియజేశారు. నగర శివారులోని రైల్వే వేగన్లకు చేరిన యూరియా, ఎరువులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాకు చేరిన 756.315 టన్నుల యూరియాలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ కు 450 మెట్రీక్ టన్నులు, ప్రైవేటు డీలర్లకు యూరియా 306.315 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు ఏ డి ఏ తెలిపారు. జిల్లాకు చేరిన యూరియా, ఎరువులను ఎప్పటికప్పుడు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ ఎస్ కె, ఫర్టిలైజర్ షాపులలో ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంచుతున్నామని ఏడిఏ తెలియజేశారు.

## బుల్ల సముద్రం గ్రామంలో స్వచ్ఛత హీసేవ



మడకశిర రూరల్ న్యూస్: మడకశిర మండలం బుల్ల సముద్రం గ్రామంలో స్వచ్ఛత హీసేవ కార్యక్రమాన్ని సర్పంచ్ రంగమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిస్టిక్, కోఆర్డినేటర్, కృష్ణా నాయక్, ఎంపీడీవో, సోనీభాయ్,పంచాయతీ కార్యదర్శి రమేష్, మండల కోఆర్డినేటర్,సతిదేవి, ఎస్సీ,సెల్ అధ్యక్షులు, నరసయ్య, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది ఆశా కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

## పరిగిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



పరిగి మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.. రేషన్ కార్డులను స్మార్ట్‌గా మార్చేసింది.. రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తుంది . శ్రీసత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రంలో గురువారం బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మ ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డ్స్ కార్యక్రమం మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మార్వో హసీనా సుల్తానా చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మండల్ కన్వీనర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ పంపిణీలో అవినీతి, అక్రమాలను ప్రభుత్వం నియంత్రించనుంది.ఈ కార్డుతో రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ సరుకులు సులభంగా పొందవచ్చు రేషన్ షాపుల్లో రద్దీ తగ్గి, సరుకుల పంపిణీ వేగంగా, సజావుగా జరుగుతుంది ఈ కార్డుల వల్ల సరఫరా వ్యవస్థ వేగవంతం కావడమే కాకుండా, మోసాలకు అడ్డుకట్ట పడుతుంది లబ్ధిదారులకు రావాల్సిన సరుకులు ఇతరులకు చేరకుండా నిరోధించవచ్చు అత్యవసర సమయాల్లో ఈ కార్డు అధికారిక గుర్తింపు కార్డుగా కూడా ఉపయోగపడుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు కాపు సేట్ల సంజీవరాయప్ప సోమప్ప కూటమి ప్రభుత్వం నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వైఎస్ఆర్ జిల్లా పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా పుష్పగిరి కంటి వైద్య డాక్టర్ల ఆధ్వ ర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి రెండు బస్సులలో వైఎస్ఆర్ జిల్లా పుష్పరి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయానికి వచ్చారు.. వెళ్లారు!!

**- మధ్యాహ్నానికే ఇంటి ముఖం పట్టిన అధికారులు.. - ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు..**






లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షిలో ఉన్న మండల అభివృద్ధి కార్యాలయంలో అధికారులు ఉదయం కార్యాలయంలో హాజరైన తర్వాత లేపాక్షి గ్రామ పంచాయతీలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వచ్చిన అధికారులు ఆ తర్వాత కార్యాలయానికి వెళ్ళకుండా ఏకంగా ఇంటి మొహం పట్టారు మధ్యాహ్నం మూడు గంటల సమయానికే అధికారులు కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో వచ్చిన అర్జీదారులు వెనక్కి తిరిగి వెళ్లడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలకు ఏదో ఒక సమస్య కొరకు సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వస్తూ ఉంటారు వెళుతూ ఉంటారు అయినప్పటికీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో చేసేదేమీ లేక కాళ్లు అరిగేలా ప్రజలు తిరగాల్సి వస్తుంది మధ్యాహ్నానికే ఉపాధి హామీ అధికారుల గదులకు, ఎంపీడీవో గదికి కూడా తాళాలు వేశారు ఈ విషయమై అక్కడ ఉన్న జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ ను ఎక్కడికి వెళ్లారు అని అడగగా హిందూపురంలో వీడియో కాన్ఫరెన్స్ అటెండ్ అవ్వడానికి వెళ్లారని తెలిపారు. ఈ విషయమై హిందూపురం సూర్య ప్రతినిధితో వీడియో కాన్ఫరెన్స్ హిందూపురంలో ఉందని అందు కోసమని అధికారులు లేపాక్షిలో లేరని తెలపగా హిందూపురంలో కూడా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లు జరగలేదని నిజాలను తెలుసుకోవడం జరిగింది. ఈ విషయమై ఎంపీడీవో ను వివరన కోరేందుకు ఫోన్ చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు, ఇలా కార్యాలయాలకు డుమ్మా కొట్టి సొంత పనుల కోసం వెళ్లే అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి జిల్లా కార్యాలయంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు..



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారతీయ జనసంఘ వ్యవస్థాపక సభ్యులు, అంత్యోదయ,ఏకాత్మ మానవతావాద సిద్ధాంత రూపకర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని గురువారం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత భారత్ మాత, దీన్ దయాల్ పండిట్ చిత్రపటాలకు బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి , రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి , రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి , మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషితరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ , శ్యాంప్రసాద్ ముఖర్జీ లు జన సంఘం స్థాపించారన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ మృతి తర్వాత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు బాధ్యతలు తీసుకొని పార్టీని అభివృద్ధి కోసం దేశ నలుమూలల తిరిగి పనిచేశారన్నారు. ఆయన జాతీయ పార్టీకి అధ్యక్షులు ఉన్నప్పటికీ కూడా సాధారణ రైలు భోగిలో ప్రయాణం చేస్తూ సమావేశాలకు వెళ్లే వారిని, వారు చిట్టచివరి ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో అంత్యోదయ ఏకాత్మ మానవతావాదం అనే సిద్ధాంతంతో ప్రజల్లోకి పోవాలని వారు చెప్పారన్నారు. రాజకీయాలకు అతీతంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మేధస్సును ఆనాడు ప్రతి ఒక్కరు కూడా గౌరవించే వారని, చివరి శ్వాస వరకు దేశం కోసం పనిచేసిన వ్యక్తి దీన్ దయాల్ అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి , ఆంజనేయులు , దేవి రెడ్డి లక్ష్మీదేవి , జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాదు పాము శెట్టి నాగరాజు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, అయ్యన్న, భీమ శేఖర్, చక్రధర్ యాదవ్, మల్లేశ్వరి, అనంత కుమారి, చంద్రకళ, రూప, మండల అధ్యక్షులు చిరంజీవి, తరుణ్, పవన్ దర్శన్ , కుళ్లాయప్ప, చంద్రశేఖర్, ఆశావాది రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గాదేవి

**- ప్రత్యేక అలంకరణగా నిలిచిన లైటింగ్**





లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన, శిల్పకళా రామంగా పేరుగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర ఆలయం లో వెలసిన దుర్గాదేవి దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక అలంకరణ లో నాలుగో రోజు అయిన గురువారం భక్తులకు కాత్యాయని దేవిగా దర్శనమిచ్చింది.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీనివాస్ కుమార్ లు,లక్ష్మీ నరసింహ శర్మ లు దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని కాత్యాయని దేవిగా ఆలయ ప్రధాన అర్చకులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ , లేపాక్షి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఓ ప్రత్యేకతను సంతరించుచున్నాయన్నారు. శిల్పకళా రామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయానికి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి వేలాదిగా పర్యాటకులు తరలివస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో ఈవో నరసింహమూర్తితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న పార్కు లో ఏర్పాటుచేసిన లైటింగ్ పర్యాటకులను సాయంత్రం వేళలో ఎంతగానో ఆకట్టుకుంటుంది ఆ లైటింగ్ ను తిలకించడానికి సాయంత్రం వరకు భక్తాదులు వేచి ఉంటున్నారు. చాలా చక్కగా దుర్గాదేవి లైటింగ్ ఉందని పర్యాటకులు వాపోతున్నారు , ఈ విధంగా లైటింగ్ ఏర్పాటు చేయడం చైర్మన్ ను అభినందించారు.



## ఎస్పీని కలిసిన టిడిపి మైనార్టీ నాయకులు

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండల పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేశారు శ్రీ సత్య సాయి జిల్లా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ సతీష్ కుమార్. టిడిపి మైనార్టీ నాయకులు నాసిర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సలకంచెరువు గ్రామంలో డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం సలకం చెరువు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో స్వస్థ నారీ శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో మహిళలలో పెరుగుతున్న రొమ్ము ,గర్భాశయ ముఖద్వార,నోటి కాన్సర్ ను తొలి దశలోనే గుర్తించేలా వైద్య సిబ్బంది అందుకోసం నిర్వహిస్తున పరీక్షలు తదితర అంశాలను వివరించారు. మహిళలకు రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలతో పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఉప్పు,నూనె, చక్కెర పదార్థాలు తక్కువ స్థాయిలో తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ ఓ గంగాధర్ ,పర్యవేక్షకుడు చంద్రశేఖర రెడ్డి,ఆరోగ్య సిబ్బంది భారతి, దివ్య , అనూష , కౌశర్, మౌనిక, జ్యోతి,రాధ, ఉష,సర్పంచ్ ఆదినారాయణ,వైస్ ఎంపీపీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్



అమరాపురం మేజర్ న్యూస్ సెప్టెంబర్ 25: మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ నందు ఎంపీడీవో రామారావు అధ్యక్షతన ఘనంగా స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల శిబిరాల కార్యక్రమం లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు నిర్వహించు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిన బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు. అలానే ప్రజలు ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన ఆహార వినియోగం చక్కెర వ్యాధి, బిపి, హృదయ ఘాతం వంటి ఆరోగ్యకర విచారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రీన్ అంబాసిడర్లకు రక్త పరీక్ష, చక్రవాది పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొల్ల పిహెచ్సి దంత వైద్యురాలు డాక్టర్ సుజిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నమ్మ, డిప్యూటీ ఎంపీడీవో సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు నరేష్ బాబు, రాజేష్, ఈరన్న, యోగానంద, గౌరమ్మ, నాగమణి, సురేష్ వారితో పాటు వెటర్నరీ అసిస్టెంట్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

### - వైద్యాధికారి శివకృష్ణ



రాప్తాడు మేజర్ న్యూస్ : మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని వైద్యాధికారి శివకృష్ణ మహిళలకు సూచించారు . మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గురువారం వైద్యాధికార శివకృష్ణ ఆధ్వర్యంలో ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం అని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శివకృష్ణ గ్రామ మహిళలకు ఆరోగ్య సూత్రాలు వివరించారు అనంతరం గర్భిణీ స్త్రీలకు మహిళలకు ప్రత్యేక వైద్య చికిత్సలు అందించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంత్ రెడ్డి , తెదేపా నాయకుల బ్రహ్మయ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయాలి..

## లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించరాదు..

### - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధిం చి కేటాయించిన రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిగా ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం (మార్చి 2025 - జూన్ 2025 క్వార్టర్)లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఈజిపి, ముద్ర, పీఎం విశ్వకర్మ, తదితర కేంద్ర, రాష్ట్ర పథకాలకు సంబంధించిన రుణాల లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. పలువురు బ్యాంకర్లు లక్ష్యాలను చేరుకోవడంతో పురోగతి తక్కువగా ఉందని, వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల బ్రాంచ్ లు పంచాయతీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆయా బ్యాంకులు క్యాంపులు ఆపడానికి వీలులేదన్నారు. బ్యాంకుల నుంచి లబ్ధిదారులకు మెసేజ్ ల ద్వారా సమాచారం అందించాలన్నారు. రూడ్ సెట్ ద్వారా మరింత ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు బ్యాంకులు సిఎస్ఆర్ యాక్టివిటీ కింద ఆర్థిక సహకారం అందించాలన్నారు. పిఎస్ఎల్ లక్ష్యాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించిన రుణాల లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో అలసత్వం ఉండరాదన్నారు. విద్యా రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు గతేడాదికన్నా చాలా తక్కువగా ఇచ్చారని, మరింత పెంచాలని, ఎడ్యుకేషన్ రుణాలను కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మంజూరు చేయాలన్నారు. మెప్మా పరిధిలో పీఎం స్వానిధి కింద రుణాలు మంజూరు చేసి గ్రౌండ్ చేయించాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో పీఎంఎఫ్ఎంఈ కింద 300 యూనిట్ల మంజూరుపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో బ్యాంకర్లు అవసరమైన సహకారం అందించాలన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సిబిల్ స్కోర్ లేకుండా రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

## ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయండి

### - దర్గా కమిటీ అధ్యక్ష కార్యదర్శుల పిలుపు

హిందూపురం మేజర్ న్యూస్ : - లేపాక్షి మండలం నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ వీర్ భక్తర్ వలి ఉరుసు మహోత్సవా లు అక్టోబర్ 4, 5, 6 వ తేది లలో మూడు రోజుల పాటు జరుగుతాయని, కుల మతాలకు అతీతంగా జరిగే ఈ ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని దర్గా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మక్తియర్, శ్రీనివాస్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఉత్సవంలో భాగంగా బుధవారం పూలకుంట సర్పంచ్ మంజునాథ్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తి గత కార్యదర్శి బాలాజి, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార నతో పాటు ఇతర పట్టణ ప్రముఖులతో పాటు అధికారులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగేపల్లి వద్ద వెలసిన హజరత్ వీర్ భక్తార్ వలి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా 4వ తేది శనివారం రాత్రి నూరని సందల్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆదివారం గందోత్సవ ఉంటుందన్నారు. సోమవారం రాత్రి హుబ్లికి చెందిన షాబాజ్ ధరాజ్, టుంకురుకు చెందిన అర్షియా నాజ్ లచే ఖవ్వాలి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఈ ప్రాంత ప్రజలతో పాటు కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తు లందరికీ అవసరమైన ఏర్పాట్లను చేసామన్నారు. కుల మతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు కలీం, షరీఫ్, జబి, మహెబూబ్ భాషతో పాటు అహలే సున్నతుల్ జమా త్ అధ్యక్షులు మహబూబ్ దౌలా, కోశాదికారి షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



## కాత్యాయని అలంకారంలో శ్రీ విజయ చౌడేశ్వరి దేవి



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పలు దేవాలయాల్లో అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు విజయలక్ష్మి టాకీస్ వద్ద దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవిగా శ్రీ విజయ చౌడేశ్వరి దేవి భక్తులకు దర్శనం ఇచ్చారు . పది సంవత్సరాలకొకసారి తిథుల గమనం వల్ల ఉత్సవాలలో ఒకరోజు అదనంగా వస్తుంది అని ఆ అదనంగా వచ్చే రోజు దుర్గాదేవిని కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తుందని అర్చకులు తెలిపారు. నవరాత్రి తొమ్మిది రోజులలో దుర్గా దేవి యొక్క తొమ్మిది రూపాలను పూజిస్తారు. ఈమే కాత్యాయయుని కుమార్తె, కాత్యాయనీ. కాత్యాయనీ దేవి నాలుగు చేతులతో చిత్రీకరించబడి ఉంటుంది. ఇందులో ఆమె తన ఎడమ వైపు పై చేతిలో కమలాన్ని, మరో చేతిలో కత్తిని కలిగి ఉంటుంది. అదేవిధంగా, కుడి చేతులు అభయ మరియు వరద ముద్రలతో కూడుకుని ఉంటాయి. పసుపు రంగు చీర ధరించిన ఆమె సింహం మీద అధిరోహించి దర్శనమిస్తుంది. కాత్యాయనీ దేవిని పూజించబడే ఇంట్లో శాంతి మరియు శ్రేయస్సు కలుగుతుంది. వివాహానికి సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్న వ్యక్తి కూడా కాత్యాయనీ దేవిని పూజించడం ద్వారా ఫలితాలను పొందగలరు.. వివాహ విషయాలలో ఆలస్యం, భార్యా భర్తల మధ్య తరచుగా విభేదాలు, సరైన భాగస్వామిని కనుగొనలేక పోవడం, వంటి సమస్యలు నవరాత్రి వేళల్లో ఆమెకై ఉపవాసం పాటిం చడం ద్వారా తొలగించబడుతుందని చెప్పబ డింది. ఆమె వర్ణనలు కాళిక పురాణాలలో కూడా కనిపిస్తాయి. కాత్యాయనీ దేవి కూడా ఆదిశక్తి అంశగా పరిగణించబడుతుంది. కావున భయాన్ని త్యజించడం కోసం కూడా కాత్యాయనీ దేవిని పూజించడం జరుగుతుందని తెలిపారు .జ్యోతిష శాస్త్రం ప్రకారం కాత్యాయనీ దేవి జన్మ కుండలి చార్టో బృహస్పతి గ్రహంతో సంబంధాన్ని కలిగి ఉంటుంది. అంతేకాకుండా ఆమెను లి'బ్రహ్మ మండల ఆదిశక్తి దేవి'లి అని కూడా పిలుస్తారు. గోకులంలోని గోపికలు, కృష్ణుని ప్రేమను పొందుటకై ఈ దేవతకు ప్రార్థనలు చేశారని చెప్పబడింది. భగవత్ పురాణంలో వారు యమునా నదిలో స్నానం చేసి ధూప దీపాలతో,పువ్వులు మరియు నైవేద్యాలను సమర్పించి ఉపవాసం చేసేవారని చెప్పబడింది. ఈ ఉపవాసాలు చేయడం ద్వారా,క్రమంగా దోషాలు తొలగిపోయి వివాహ మార్గాన్ని సుగమం చేస్తుందని చెప్పబడింది. దేవీ నవ రాత్రులలో కాత్యాయని దేవీని పూజ చేయడం వివాహాది సమస్యలతో భాదపడేవారికి అత్యంత ముఖ్యమైన రోజుగా చెప్పబడుతుంది. దసరా ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మెట్లపై నుంచి కిందపడి వ్యక్తి మృతి



తలుపుల, మేజర్ న్యూస్:మండలంలోని ఓబుళరెడ్డి పల్లి ఎస్సీ కాలనీ చెందిన రవీంద్ర (34) గురువారం ఉదయం మిద్దె పైకి ఎక్కుతూ మెట్ల ను ఎక్కుతూ జారి పడడంతో తలకు తీవ్ర గాయమైంది. గాయపడిన ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన తిరుపతి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి 16 నెలల బాలుడు, భార్య పల్లవి ఉందని, భార్య ప్రస్తుతం 4 నెలల గర్భవతి ఉన్నట్లు బంధువులు తెలిపారు.

## పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో గల అంబేద్కర్ సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు ఆధ్వర్యం లో జన సంఘ్ వ్యవస్థాపకులు, దేశం కోసం సర్వస్వాన్ని అంకితం చేసిన మహనీయులు పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మహనీయుని ఆశయాలు, సిద్ధాంతాలను ఎల్లవేళలా పాటిస్తూ ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సున్నం పల్లి రంగారెడ్డి, అశ్వర్థప్ప, బీజేవైఎం జిల్లా కార్యదర్శి నరేష్ బాబు, మండల నాయకులు ఆకుతోటపల్లి కిష్టప్ప, నాగప్ప, అశరఫ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన భవనాన్ని ప్రారంభించిన ఉపకులపతి, రిజిస్ట్రార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జెఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ నూతన భవనాన్ని గురువారం ఉదయం 11 గంటలకు ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య చేతుల మీదుగా సెంట్రల్ యూనివర్సిటీ ఆవరణలో లాంఛనంగా ప్రారంబించారు. ఈ సందర్బంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య బి. చంద్రమోహన్ రెడ్డి పూజావిధులు నిర్వహించారు. ఈ సందర్భంలో ఎగ్జామినేషన్ డైరెక్టర్, కంట్రోలర్, అసిస్టెంట్ కంట్రోలర్, యూనివర్సిటీ వివిధ విభాగాల డైరెక్టర్లు, జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్‌లు, విభాగాధిపతులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎంబీఏ విభాగానికి చెందిన అధ్యాపకులు, బోధన మరియు బోధ నేతర సిబ్బంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రారంభోత్సవ సభలో ఉపకులపతి ప్రసంగిస్తూ ఎంబీఏ విభాగానికి కావలసిన అన్ని సౌకర్యాలు, సహాయ సహకారాలు విశ్వవిద్యాలయం నుండి నిరంతరంగా అందజేస్తామని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎంబీఏ భవనం భవిష్యత్తులో స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ ప్రధాన కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య బి. చంద్రమోహన్ రెడ్డి హాజరైన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు సకాలంలో సజావుగా పంపిణీ చేయాలి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొం దించిన స్మార్ట్ రేషన్ కార్డుల ను లబ్ధిదా రులకు సకాలంలో సజావుగా అందిం చాలని డీలర్లకు, సచివాలయ సిబ్బందికి మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ సూచిం చారు. గురువారం స్థానిక ఒకటవ, రెండవ సచివాల యాల పరిధిలోని, అడవి బ్రాహ్మణపల్లి సచివాలయ పరిధి లోను స్మార్ట్ కార్డుల పంపిణీ నిర్వహిం చారు. అవినీతి అక్రమాల నిరోధించ డానికి, సక్రమంగా లబ్ధిదారులకు సబ్సిడీ నిత్యవసర వస్తువులు వేగవంతంగా సకా లంలో అందించాలన్న ఆశయంతో ప్రభుత్వం స్మార్ట్ కార్డుల ను రూపొందించడం జరిగిందన్నారు. ప్రభు త్వ ఆదేశాల మేరకు సజావుగా సకాలంలో లబ్ధిదారుల ఇంటి వద్ద స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆనంద్, నారాయణస్వామి, చికెన్ తిరుపాల్, రామాంజనేయులు, అశోక్, ఎల్ నారా యణస్వామి, హరి, గుర్రప్ప, బాలకృష్ణ, డీలర్ చంద్ర సేన తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన



తనకల్లు మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోటపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయం పై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సనావుల్లా రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై విస్తృతంగా వివరించారు. సేంద్రియ ఎరువులు వాడడం వలన రైతుల ఖర్చు తగ్గడంతో పాటు భూమి సారవంతంగా మారుతుందన్నారు. పంట ఉత్పత్తుల్లో రసాయన ఎరువులు, పీడక నాశనకాల అవ శేషాలు తగ్గి మానవ ఆరోగ్యం మెరుగుపడు తుందని, కాన్సర్ వంటి వ్యాధుల బారిన పడకుండా కాపాడుకో వచ్చని చెప్పారు. ఆవు పేడ, ఆవు మూత్రంతో ఘన, ద్రవ జీవామృ తం తయారీ విధానాలను రైతులకు చూపించారు. ఒక ఎకరాకు 400 కిలోల ఘన జీవామృ తం వాడితే మంచి దిగుబడులు వస్తా యని అలాగే నిమ స్త్రం తయారు చేసి పిచికారి చేస్తే పంటలో పురుగులు గుడ్లు పెట్టకుండా పంట రోగాలనుండి రక్షణ కలుగుతుందన్నారు. ఆవు మూత్రం వృథా కాకుండా సేకరించి జీవామృతం రూపంలో వాడుకోవాలన్నారు. రైతులు యూరియా బదులు 500 ఎంఎల్ నానో యూరియాను వినియోగించాలని, ఇందులోనూ అధిక నత్రజని ఉండి పంటలకు ఉపయోగ కరమని తెలిపారు. అనంతరం వేరుశనగ పంటను పరిశీలించి పలు సూచనలు సలహాలు అందిం చారు. ఈ కార్యక్రమం లో ఏవో భారతి, ఏఈఓ కవిత, ఎంపీ ఈఓ రవీంద్ర నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్



కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు గురువారం ఆస్పత్రి సూపరెడ్డెంట్ విజయలక్ష్మి అధ్యక్షతన విజయలక్ష్మి స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంతో పాటు, కదిరి మున్సిపాలి టీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఇందులో వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రతిరోజు విధుల్లో పాల్గొంటారని వారు ఆరోగ్యవంతులుగా ఉండాలన్న లక్ష్యమని, ప్రతి ఒక్కరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త ఎస్ బాహావుద్దీన్, వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, నాయకులు బాబయ్య, టిడిపి నాయకులు, డాక్టర్ హుస్సేన్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అధికారులు



ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో పల్లవి మండల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛ తహి కార్యక్రమంలో భాగంగా డి ఆర్ డి ఏ వెలుగు కార్యాలయ ఆవరణం నందు అధికారులు మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వడంతో పాటు.. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరాం ప్రసాద్ రెడ్డి, ఏపిఎం రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి శంకర, సీసీలు వేణుగోపాల్, రత్నమయ్య, చెన్నకేశవులు, ఎం.ఎస్ సెక్రటరీ, వివోఏలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## బిఎల్ఓలతో తహసీల్దార్ సమావేశం

లేపాక్షి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన లేపాక్షి లోని తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో తహసీల్దార్ సౌజన్య లక్ష్మి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె వారితో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఏర్పాటు చేసిందని ఈ రివిజన్ ద్వారా ఓటు హక్కు ఎలా నమోదు చేసుకోవాలి, ఎలా వినియోగించుకోవాలి ప్రజలకు అవగాహన కల్పిస్తారు అన్నారు కావున ప్రతి ఒక్క బిఎల్ఓలు , సూపర్వైజర్లు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గురువారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణే శ్వరి దేవి అలంక రణలో పూజలు అందుకున్నారు. శరన్నవ రాత్రులలో భాగంగా అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషే కాలు, హెరీమాలు అనంతరం అమ్మ వారికి శ్రీ అన్నపూర్ణే శ్వరి దేవి అలంకరణ తో భక్తుల కు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. విజయదశమి వరకు అమ్మవారికి రోజు ఒక్క అలంకర ణతో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కలు తీర్చుకోవాలని ఆల య కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సహకరించడం లేదు – డీలర్ల ఆవేదన

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : లబ్ధిదారుల ప్రయో జనాల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ లో సచివాల సిబ్బంది సక్రమంగా సహకరిం చడం లేదంటూ పలువురు డీలర్లు ఆరోపించారు. ఈనెల 30వ తేదీలోగా లబ్ధి దారులకు స్మార్ట్ రేషన్ కార్డులు ఆన్లైన్ లో నమోదు చేసి పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిం దన్నారు. ఒక్కో చౌక దుకాణ పరిధిలో 500 నుండి 1000 వరకు కాళ్లు పంపిణీ చేయా ల్సి ఉందని, వీటిని ఆన్లైన్లో నమోదు చేయాల్సిన సచివాల య సిబ్బంది తక్కువ సమయం కేటాయిం చడం వలన కార్డులు పంపిణీ చేయలేకపో తున్నాం అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇతర పనులకు వెళ్లాల్సి ఉంటుందని సచివా లయ సిబ్బంది కేవలం గంట నుండి రెండు గంటలు మాత్రమే కార్డులు పంపిణీలో సహకరిస్తున్నారన్నారు. తద్వారా రేషన్ కార్డుల పంపిణీ ఆలస్యం అవుతోందని లబ్ధిదారులు తీవ్ర అస హనం వ్యక్తం చేస్తున్నా రని డీలర్లు తెలిపారు. మండల వ్యాప్తంగా సుమారు 18838 స్మార్ట్ కార్డులు మం జూరు చేయగా నేటి వరకు కేవలం 5700 స్మార్ట్ కార్డులు మాత్ర మే పంపిణీ చేసినట్లు రికార్డులలో నమోద యిందన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని రాగా ముదిగుబ్బ మండలం స్మార్ట్ కార్డులు రేషన్ పంపిణీ లో జిల్లాలో నాలుగో స్థానంలో ఉందని, ధర్మవరం డివిజన్ మొదటి స్థానంలో ఉందని తెలిపారు.

## కాత్యాయనీ దేవిగా దర్శనమిచ్చిన పెద్దమ్మ స్వామి అమ్మవారు

కొత్తచెరువు, మేజర్ న్యూస్ : కొత్తచెరువు మండల కేంద్రంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ స్వామి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా 4వ రోజు పెద్దమ్మ స్వామి భక్తులకు కాత్యాయని దేవి రూపంలో దర్శనమిచ్చారు. పురోహితులు అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. భక్తులు అమ్మవారికి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మ వారికి టెంకాయలు కర్పూరం, కానుకలు సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు.



## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ సూచనల మేరకు పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఏకాత్మతా మానవతావాదం సమగ్రమైన మానవతవాదం అనే మహెూన్నత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆధ్యాత్మికతనే ఆలంబనగా మనిషి మనీషిగా ఎదగడమే లక్ష్యంగా దేశ సేవనే జీవిత పరమావధిగా కార్యకర్తల మనోహృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహెూన్నత వ్యక్తి పండిట్ దీన్ దయాల్ చూపిన మార్గంలోనే అంత్యోదయ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోందని తెలియజేశారు. ఏకాత్మ మానవతావాదాన్ని అంత్యోదయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆయన జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తలు స్మరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రవి, పట్టణ ఉపాధ్యక్షులు పాపన్న, బిజెపి సీనియర్ నాయకులు ప్రభాకర్ ఆచారి, డాలేశ్వర్, శివప్ప, మంజు, శ్రీరాములు, సాయి, గణేష్, మహేష్, వంశీ, నాగలక్ష్మి, శంకరమ్మ, శశి మరియు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దోమల బెడద నుండి పుర ప్రజలను కాపాడండి

### - సిపిఐ, మహిళా సమైక్య డిమాండ్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) మరియు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సబిరా మాట్లాడుతూ పట్టణంలోని సిపిఐ కాలనీ నందు ప్రభుత్వ ఎస్టీ గర్ల్స్ కాలేజ్ హాస్టల్, బీసీ గర్ల్స్ హాస్టల్, కస్తూరి బాయి రెసిడెన్షియల్ పాఠశాల మరియు కాలేజ్, ఎస్సీ బాయ్స్ కాలేజ్ హాస్టల్, ఉర్దూ ప్రాథమిక పాఠశాల, అలాగే రహమత్పురం సమీపంలో ప్రభుత్వ జాకీర్ హుస్సేన్ స్కూల్ ప్రాంతంలో హిందూపురంలో ఉన్న చెత్తాచెదారం, మటన్ మరియు చికెన్ ఇతర వ్యర్థాలను అక్కడ వేయడం వల్ల దోమల బెడద తీవ్రంగా ఉంది. ఇక్కడ మటన్, చికెన్ వ్యర్థాలు వేయడం వల్ల వీధి కుక్కలు అధికమై ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ప్రజలు, మరియు హాస్టల్లో ఉన్న విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు వెంటనే ఈపాగింగ్ చేసి దోమల బారిన పట్టణ ప్రజలను కాపాడాలని మున్సిపల్ కమిషనర్ ని సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు బిబి ఐషా, సల్మా, షబానా, షాహిరా, శాంతమ్మ, సిపిఐ కార్యవర్గ సభ్యులు సమీవుల్లా, అన్సార్, నౌషాద్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ బాషా, తాలూకా అధ్యక్షుడు జిలాన్, కార్యదర్శి ఫైరోజ్, ఉపాధ్యక్షుడు జియా దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## క్లాప్ మిత్రలకు ఆరోగ్య పరీక్షలు



అగళి మేజర్ న్యూస్ : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా అగళి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలందరికి గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శివానంద వైద్య పరీక్షలు నిర్వహించారు. రోజు తడి చెత్త,పొడి చెత్త సేకరించి ట్రాక్టర్లో డంపింగ్ యార్డ్ కు చెత్తను తరలిస్తుండడంతో వారి ఆరోగ్యం క్షీణించకుండా ఈవో ఆడి పద్మ,సెక్రెటరీ రంగనాథ లు వారిని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి వారికి బీపీ, షుగర్, హెచ్ బి తదితర వైద్య పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివానంద, చిదానందప్ప, సూపర్వైజర్ హెచ్. జయమ్మ ఈఓఆర్డి పద్మ, ఏఎన్ఎం మంజుల సెక్రటరీ రంగనాథ్, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌ను మొదట గ్రీన్ ఆఫీస్‌గా తీర్చిదిద్దుతాం..

### - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** స్వచ్ఛత హి సేవా, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాథ్ కార్యక్రమం స్పూర్తితో ప్రజలు అందరూ తమ వంతు బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని, మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో మన వంతు బాధ్యతగా అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ఏక్ దిన్ - ఏక్ ఘంట - ఏక్ సాథ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లో స్వచ్ఛత హీ సేవ స్పూర్తితో శ్రమదానం చేసి కలెక్టరేట్ ఆవరణాలను శుభ్రం చేసి చెత్తను తొలగించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ ఏ.మలోల, అధికారులు, ప్రజలు, మున్సిపల్ శాఖ, పారిశుధ్య కార్మికులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాథ్ (ఒక రోజు - ఒక గంట - అందరము కలిసి) కార్యక్రమం స్పూర్తితో ప్రజలు అందరూ తమ వంతు బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని, మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో తమ వంతు బాధ్యతగా అందరూ ఉండాలని అన్నారు. ప్రతి రోజు చాలా మంది ప్రజలు కలెక్టరేట్ కు వస్తుంటారని, ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. స్వచ్ఛత హీ సేవా, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో మున్సిపల్ శాఖ వారి సమన్వయంతో పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో ఒకే సారి ఈ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం చేయకుండా పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. అక్టోబర్ 2 నాటికి మున్సిపల్ స్థాయిలో బట్ట బ్యాగులను పంపిణీ చేయనున్నామని అన్నారు. రీసైకిల్ ప్లాస్టిక్ ఉపయోగిస్తే పర్యావరణం దెబ్బతింటుందని, అది భూమిలో కలిసి పోదని, ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 3 లక్షల మొక్కలు నాటడం జరిగిందని, నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా చాలా ముఖ్యమన్నారు. ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయంగా జ్యూట్, బట్ట సంచులను వాడాలన్నారు. అలాగే అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గ్రీన్ ఆఫీస్ లు గా ప్లాస్టిక్ వాడకం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్ మొదటగా గ్రీన్ ఆఫీస్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం స్వచ్ఛత హీ సేవా స్వర్ణాంధ్ర స్వచాంద్ర ప్రతిజ్ఞ చేసి అందరితో చేయించారు. అనంతరం పలువురికి పర్యావరణ హిత బట్ట బ్యాగులు పంపిణీ చేశారు. తదనంతరం స్వచ్ఛత హీ సేవా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సెల్ఫీ పాయింట్ నందు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సెల్ఫీ దిగారు.

## పరిశోధనలతోనే వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు

### - మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాల మైక్రోబయాలజీ విభాగంలోని వైరల్ రీసెర్చ్ డయాగ్నొస్టిక్ లేబరేటరీ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని పోలిమరైజ్ చైన్ రియాక్షన్, ఎలిసా పరీక్షలపై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా హాజరయ్యారు. ఇంచార్జ్ హెచ్ వో డి డాక్టర్ హైమావతి, వైరల్ రీసెర్చ్ డయాగ్నొస్టిక్ లేబరేటరీ కో ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ వేముల సరోజ, నాన్ మెడికల్ సైంటిస్ట్ డాక్టర్ అనురాధ అతిథులకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయ శ్రీ మాట్లాడుతూ పరిశోధనలతోనే వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు సాధ్యమవుతాయని, నూతన ఆవిష్కరణలకు నాంది పలకగలమని అందుకే పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు పరిశోధనాత్మకంగా, ప్రశ్నాత్మకంగా, మన విద్య సమాజానికి ఏ విధంగా మేలు చేయగలదు అని ఆలోచించే విధంగా అభ్యసించాలని, వైద్య ఉపాధ్యాయ సిబ్బంది అంతా ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలిపారు. పరిశోధనల వైపు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న మైక్రోబయాలజీ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. 48 మంది వివిధ విభాగాల పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు కో ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ సరోజ, నాన్ మెడికల్ సైంటిస్ట్ అనురాధ, రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్ గీత, సీనియర్ టెక్నీషియన్లు చైతన్య, రాజశేఖర్, సరిత తదితరులు పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు తెలుసా ఎలిశా, పి సి ఆర్ పరీక్షలపై హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైక్రో బయాలజీ ఇంచార్జ్ హెచ్ వో డి డాక్టర్ ఆర్ హైమావతి, డాక్టర్ శైలజ, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ లలిత భవాని, డాక్టర్ దివ్య, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ ఎల్లం నాయుడు, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, మైక్రో బయాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## కదిరిని పరిశుభ్రంగా ఉంచుకుందాం

### - తిరువీధుల్లో స్వచ్ఛతాహి కార్యక్రమం



కదిరి, మేజర్ న్యూస్ : స్వచ్ఛ కదిరి పట్టణాన్ని ఉంచుకొని ఎందుకు ప్రతి ఒక్కరు ముందుండాలని అధికారులు, టిడిపి నాయకులు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర స్వచ్ఛ మిషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా బాహావుద్దీన్, వైస్ చైర్మన్లు రాజశేఖర్ ఆచారి, బాబయ్య లు పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి తిరుమాడ వీధులలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు కదిరి పట్టణాన్ని స్వచ్ఛత హీసేవ ఉంచాలన్న ఉద్దేశంతో పట్టణంలోని తిరుమాడ వీధిలలో శుభ్రపరస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తద్వారా కదిరి పట్టణాన్ని స్వచ్ఛ కదిరి గా మార్చవచ్చని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పరక చేతపట్టి వీధులలో ఊడవడం జరిగింది. సందర్భంగా ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి ఆశయాలను నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కార్మికులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## నిద్రగట్ట గ్రామంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నిద్ర గట్ట గ్రామంలో మహాత్మ జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కోటి మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు కోరారు. అదే విధంగా నిద్ర గట్ట గ్రామంలో సర్పంచ్ రాధమ్మ లోకేష్ ఆధ్వర్యంలో నిద్ర గట్ట గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలను నాటారు,ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని తన బాధ్యతలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు ఏపీఓ శివన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఈరన్న, య ర్రగుంటప్ప, మాజీ సర్పంచ్ హనుమంత రాయప్ప ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హేమావతిలో ఆధార్ సేవా కేంద్రం పునః ప్రారంభం



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హేమావతి సచివాలయంలో గురువారం ఆధార్ సేవా కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు అధ్యక్షులు ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ టిఎన్టియుసి తాలూకా ఉపాధ్యక్షులు రామచంద్రప్ప చేతులు మీదుగా ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. హేమావతి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజలకు ముఖ్య గమనిక ఏమంటే వైకాపా ప్రభుత్వ హయాంలో ఉన్న ఆధార్ సెంటర్ రద్దు పరిచారు. కానీ కూటమే ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఆధార్ సేవా కేంద్రం లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చిందని ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేదని ఈ సందర్భంగా తెలిపారు, అదే విధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత హేమావతి సచివాలయంలో ఆధార్ కేంద్రం తీసుకోవడంతో హేమావతి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమారస్వామి పంచాయతీ కన్వీనర్ తిప్పజ క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి బూతు ఇంచార్ శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు మహాలింగప్ప శివన్న ప్రభాకర్ తిమ్మన్న అంజినప్ప మల్లేష్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత రవాణా పర్యవేక్షణాధికారి బాష మృతికి సంతాపం



కదిరి, మేజర్ న్యూస్: ఆర్టీసీ కదిరి డిపో నందు రవాణా పర్య వేక్షణాధికారి గా పని చేసి పదవీ విరమణ పొందిన ఎస్.మహబూబ్ బాష (71) బుధవారం రాత్రి మృతి చెందారు. కదిరి డిపో నందు రాజబాబుగా పేరుతో ఉద్యోగుల తో ఐకమ త్యంగా కలసి పనిచేసి, కదిరి డిపో అభివృద్ధికి పాటుపడి, అందరి ఆదరాభిమానాలు సంపాదించుకున్నారు. మహబూబ్ బాషా పార్ధివదేహంను రిటైర్డు ఉద్యోగుల అసోషియేషన్ నాయకులు గోపాలక్రిష్ణ, హరిమోహన్,బాష,మస్తాన్ వలీ తదితరులు సందర్శించి, నివాళు లు అర్పించి, సంగం తరుపున రూ.5000 గౌరవాధ్యక్షుడు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, రూ.5000 మొత్తం10,000లు నగదును దహనక్రి యల ఖర్చు క్రింద బాష కుమారుడు దాదాపీర్ కు అసో షియేషన్ నాయకులు అందజేశారు.

## పార్వతీదేవి దివ్య అలంకరణలో వాసవి మాత



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక కన్యకా పరమేశ్వరి దేవా లయంలో శరన్న వరాత్రులలో భాగంగా నాలుగవ రోజున గురువారం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ పార్వ తీదేవి దివ్యలం కరణలో కొలువై భక్తులకు దర్శన్ భాగ్యం కల్పించారు. శ్రీ పార్వతి దేవి దివ్యాలంకరణలో కొలువైన వాసవి కన్యకా పరమేశ్వరుని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతి పూజ, కలశారాధన, గోపూజ, అమ్మవారి అభిషేకం, మహా మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు.

## అంగన్వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి : సిఐటియు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లాలో 12 ప్రాజెక్టులలో ఉన్న మేజర్ సమస్యలను ఐసిడిఎస్ పిడి దృష్టికి జాయింట్ కమిటీ సమావేశం సందర్భంగా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి తెలిపారు. ప్రాజెక్టుల పరిధిలో 2020 సంవత్సరం నుంచి వివిధ ప్రాజెక్టులలో నెల నుంచి పది నెలలు వరకు కొంతమందికి పెండింగ్ ఉన్న వాటిని వెంటనే చెల్లించాలని తెలియజేశారు. కూరగాయల బిల్లలు ,సెంటర్ అద్దెలు ,రిటైర్మెంట్స్, బిల్లులు అనేక రూపాల్లో పెండింగ్ ఉన్న వాటిని వెంటనే చెల్లించాలని తెలియజేశారు. మినీ వర్కర్లకు సంబంధించి లిస్ట్లో వచ్చిన వారితో పాటు పదవ తరగతి పాసై పేరు నమోదు కానీ వారందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. సంక్షేమ పథకాలు అర్హత కలిగిన వాళ్ళందరికీ వర్తించే విధంగా పెన్షన్ ,వికలాంగుల పెన్షన్, వితంతు పెన్షన్, వచ్చే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యని కలెక్టర్ ద్వారా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్టులలో తగినంత మంది సూపర్వైజర్లు లేక చాలా ఇబ్బందులు గురవుతున్న పరిస్థితుల్లో లేని పోస్టులన్నిటిని వెంటనే భర్తీ చేయాలని ఇన్చార్జ సూపర్వైజర్లు ఈ జిల్లాలో ఉన్నార ని వారికి 2017, 18 లో ఒక సంవత్సరం పని చేశారనీ .వారికి బకాయి పడ్డ జీతాలను వెంటనే చెల్లించాలని అర్హత ఉన్న హెల్పర్లను ప్రమోషన్ ఇవ్వాలని జీవో ఉన్న రాజకీయ జోక్యంతో వారికి అన్యాయం జరుగుతుందని వాటిని ప్రోత్సహించకుండా అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపైన ఐ సి డి ఎస్ పిడి ప్రమీల స్పందించి. స్పందించి జాయింట్ కమిటీ సమావేశంలో సభ్యులు చెప్పిన ప్రాజెక్టుల పరిధిలో ఉన్న సమస్యలను రాతపూర్వకంగా తీసుకొని ఏ ప్రాజెక్టులో ఏ సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కారం చేస్తామని పిడి హామీ ఇచ్చారు .ఇలాంటి జాయింట్ మీటింగ్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలని ,సిఐటియు నాయకులు తెలపడంతో పరిశీలిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, జిల్లా కోశాధికారి రంగమ్మ ,12 ప్రాజెక్టుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ,కోశాధికారులు పాల్గొన్నారు.

## 12 టన్నుల యూరియా దిగుమతి



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం కార్యాలయానికి 12 టన్నుల 600 కేజీ యూరియా 280 బ్యాగులు దిగుమతి అయి నట్లు స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు యూరియా కొరత లేకుండా ఎప్పటికప్పుడు డిమాండ్కు అనుకూలంగా యూరియా దిగుమతి కావడం అర్శించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరపసముద్రం మంజునాథ్, మీసేవ ఆధార్ సెంటర్ నిర్వాహకులు నిరంజన్, కెంకెర తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు భరత్ రెడ్డి మహిళా రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయండి – ఎమ్మార్పీఎస్ ఓబులేష్

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ ఆత్మా రామాలయంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఎమ్మార్పీఎస్ ఓబులేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అక్టోబర్ 13న అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా జిల్లా ఇంఛార్జ్ చిన్న సుబ్బారావు ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించామని తెలియజేశారు. మందకృష్ణ మాదిగ జిల్లా పర్యటన విజయవంతం చేయాలని కోరారు. బైక్ ర్యాలీలో తప్పెట కళాకారులు, ఎమ్మార్పీయస్ నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలోని ఎంఎస్పీ శింగనమల కన్వీనర్ జలాలపురం ఓబులేసు, కో కన్వీనర్ దండు శివమూర్తి, కళాకారుల అధ్యక్షుడు నాగరాజు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రామాంజనేయులు, కోశాధికారి ముంతా పవన్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.



## బేడ బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని సీఎంకు ఎమ్మెల్యే దగ్గుబాటి లేఖ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కుల ధ్రువీకరణ పత్రాలు లేక విద్య, ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్న బేడ బుడగ జంగాల కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని సీఎం చంద్రబాబు కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ లేఖ రాయడంపై జిల్లా బేడ బుడగ సంక్షేమ సంఘం కార్యదర్శి సిరిశాల అంజి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం నగరంలో అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయానికి బేడ బుడగ సంఘం నాయకులు వెళ్లి కార్యాలయ ప్రతినిధుల ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి సిరిశాల అంజి మాట్లాడుతూ 2008 నుండి 2025 వరకు 17 ఏళ్లుగా కుల ధృవీకరణ పత్రం లేకపోవడంతో విద్య, ఉద్యోగ, సంక్షేమ పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. బేడ బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఫైలు కేంద్రానికి పంపించారని, కానీ అది ఐదు నెలలుగా ముందుకు సాగకపోవడంతో సంఘం ఆధ్వర్యంలోఅనంతపురం ఎమ్మెల్యేకు వివరించామన్నారు. మా కులస్తుల ఆవేదనను గమనించిన ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని చంద్రబాబు నాయుడు లేఖ రాసి సమస్య పరిష్కారానికి చొరవ చూపడం పై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిశాల నారాయణస్వామి, శిరీషాల మల్లికా, మోతి కుల్లాయప్ప, సిరవాటిసాయి, మోతి రాము, బలగొల్ల బాబు, టిడిపి నాయకులు హేమంత్, వాల్మీకి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంత పురం ఆర్పీఎస్ తెలియజేయడ మేమనగా తాటి చెర్లహ అనంతపురం రైల్వేస్టేషన్లో డౌన్ లైన్ మధ్యలో ఈ రోజు ఉదయం 06:06 గంటలప్పుడు ప్రశాంతి ఎక్స్ప్రెస్ 18463 అనంతపురం మార్గము వెళ్లే రైలు కింద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు సుమారు 35-40 సంవత్సరాలు కలిగి ఉండి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకొని తల నుజ్జు నుజ్జు అయ్యి శరీరమంతా రక్త గాయాలు అయ్యి అక్కడికక్కడే చనిపోయాడు ఇతని ఊరు పేరు ఇంకా తెలియ రాలేదు ఇతను ఆచూకీ తెలిసినవారు వెంటనే ఈ క్రింద ఫోన్ నెంబర్ కి సంప్రదించవలసిందిగా కోరడమైనది. మరిన్ని వివరాలకు టీ దామోదర్ 7013308693 సంప్రదించాలన్నారు.











# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక



















